


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 17 జూన్ 2025 పేజీలు 12

## అభివృద్ధి పథకాలు

# పేదలకు అందేలా పనిచేయాలి




### కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన నిరుపేదలకు అందేలా సంక్షేమ శాఖల అధికారులు బాధ్యతతో పనిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీరకించిన హరిచందన దాసరి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారు లతో పరిచయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంకొసం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా సం క్షేమ అధికారులు బాధ్య తగా పనిచేయాల న్నారు. పరిపా లనలో ఏలాంటి సమస్యలు లేదా సందేహాలు ఉన్న నిస్సం కోచంగా నేరుగా తనను సంప్రదించాలని ,సంక్షేమ, వైద్య, రెవెన్యూ శాఖలపై తాను ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తున్నట్లు,జిల్లా అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అంది ంచాలని ఆమె కోరారు. ఈ సం దర్భంగా జిల్లా అధికారులు ప్రత్యేకంగా నూతన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరినికల్సి పూల బోకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుం దరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారి, జిల్లా సంక్షేమ అధికారులు,హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.







## అందరి సహకారంతో

# ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం

### ఉన్నతాధికారుల సమావేశంలో ప్రజాప్రతినిధులు






అమీర్ పేట,మేజర్ న్యూస్: అందరి సహకారంతో బల్కం పేట ఎల్లమ్మ కల్యాణో త్సవం కన్నుల పండువగా నిర్వహి స్తామని ప్రజాప్రతి నిధులు అన్నారు. జూలై 1న జరగనున్న అమ్మవారి కల్యాణ ఏర్పాట్లపై వివిధ శాఖల ఉన్నతా ధికారులతో సమావే శాన్ని సోమవారం నిర్వహిం చారు. సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,సనత్ నగర్ నియోజకవర్గ

మిగతా 2లో

ST. JOSEPH'S DEGREE & PG COLLEGE
Autonomous, Affiliated to Osmania University, Re-Accredited by NAAC 3rd Cycle

2025 - 26 ADMISSIONS OPEN
Register Online: http://slchyd.in

PROGRAMMES OFFERED

COMMERCE
• B.Com
• B.Com (Computers)
• B.Com (Honors)
• B.Com (Professional)
• B.Com (IT)
• B.Com (I F & A) in Collaboration with ACCA & ISDC

SCIENCE
• B.Sc. (Mathematics, Physics, Computer Science)
• B.Sc. (Mathematics, Statistics, Computer Science)
• B.Sc. Honors (Mathematics, Statistics, Data Science)

MANAGEMENT
• BBA
• BBA (IT)
• BBA (Business Analytics) in collaboration with Miles Education
• BBA (Financial Markets) in collaboration with NSE Academy
• BBA (Entrepreneurship)

ARTS
• B.A (Journalism, Psychology, English Literature)
• B.A. (Digital Media and Mass Communication)

POSTGRADUATE
• MBA (Finance, Marketing, HR, Operations and Entrepreneurship)
• M.A (Journalism and Mass Communication)



ICET Code: JOSE

For More Details: Ph: 96765 78555, 90300 70475, 93482 88666 | 040-23234860, 23231769
Main Campus: 5-9-1106, King Koti Road, Gunfoundry, Hyd-29.
www.josephscollege.ac.in / www.josephspgcollege.ac.in

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలి

## బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరాష్ట్రంలో వివిధ శాఖలలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయం లో కాంగ్రెస్పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేస్తానన్న హామీని దాదాపు 20 నెలల నుంచి రెగ్యులరైజేషన్ చేయకుండా మరిచిపోయిందన్నారు. కనీసం ప్రతి సంవత్సరం ఆర్థిక శాఖ రెన్యూవల్ చేయాలి కానీ, రెన్యువల్ చేయడం లేదన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని శాఖలలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కుటుంబాలు ఉద్యోగాల మీద ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ప్రభుత్వం రెగ్యులరైజేషన్ చేయకపోతె వారి కుటుంబ సభ్యులు రోడ్డు మీద పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుస్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# బౌద్ధనగర్లో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రైవేట్ కిడ్స్ క్లబ్బులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ముషీరాబాద్ మండల పరిధిలోని బౌద్ధనగర్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు వెలుస్తున్నాయి. నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో ప్రైవేట్ పాఠశాలలు పెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి కిట్స్ క్లబ్ లు వెలుస్తున్న మూలాన చుట్టూ పక్కల ఉండే నివాసితులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అక్రమంగా వెలుస్తున్న పాఠశాలలపై కిడ్స్ క్లబ్ లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పరిమితులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## బిట్టు బార్ పక్కనే నిబంధనలకు విరుద్ధంగా (ఎస్.ఎం.ఎస్.) ప్రైవేట్ పాఠశాల.. పట్టించుకోని అధికారులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ముషీరాబాద్ మండల పరిధిలోని సీతాఫలమండి బిట్టు బార్ పక్కనే నబంధనలకు విరుద్ధంగా ప్రవేట్ పాఠశాల, నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో ప్రైవేట్ యాజమాన్యాలు కనీసం ఎటువంటి ఫైర్ సేఫ్టీ వసతులు కూడా లేని నిర్మాణంలో పాఠశాలను నిర్వహిస్తున్నారు. మొన్ననే పరిమితులు లేవని ఇదే పాఠశాల భవనాన్ని జీహెచ్ఎంసి అధికారులు కొంచం కూల్చివేశారు. మెయిన్ రోడ్డును ఆనుకొని ఇలాంటి పాఠశాలలు వెలుస్తున్న మూలాన చుట్టు ప్రక్కల ఉండే నివాసితులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అక్రమంగా వెలుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవలసిన విద్యాశాఖ అధికారులు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్, లాల్ బజార్, తిరుమలగిరి బ్రాంచ్ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం

హైదరాబాద్, మేజర్న్యూస్: నూతన విద్యా సంవత్స రం వేసవి సెలవుల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సోమ వారం పాఠశాలలు తీర్చుకోనున్నాయి. గౌతమ్ మోడల్ స్కూల్, తిరుమల గిరిలో అడ్మిషన్లు ప్రారం భం. ఈ పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తూ దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. గౌతమ్ మోడల్ స్కూల్ అనేక బ్రాంచ్లతో కొన్ని సంవత్సరా లుగా ఎంతో నూతన ప్రణాళికలతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ తల్లిదండ్రుల నమ్మకాన్ని పొందు తుంది. ఈ పాఠశాలలో చదివే పిల్లలు విద్య నైపు ణ్యా లు మెరుగుపరుచుకోవడమే కాకుండా ఇతర సహ పాఠ్య కార్యకలాపాలలో కూడా స్కూల్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అని పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన తెలిపారు. ఇందులో అత్యాధునిక సదుపాయలతో పాటు తరగతి గదులు, కంప్యూటీకరించిన ప్రయో గశాలలు, అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయం ఉంది. శారీరక విద్య అనేది గౌతమ్ మోడల్ స్కూల్లో ఒక భాగం అని తెలిపారు. 24/7 నిఘా ఆధారిత రవాణా గౌతం మోడల్ స్కూల్ విద్యార్థులకు పూర్తి భద్రత కల్పిస్తుంది తమ పిల్ల లు సురక్షితమైన వాతావర ణంలో సురక్షితంగా ఉన్నారని నమ్మకంతో తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకు ంటుంది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనవి.

# డి సన్స్ పటోలా వస్త్ర ప్రదర్శన ఆరంభం

## చేనేతను మరింత ప్రోత్సహించాలి: పద్మశ్రీ డాక్టర్ పద్మజా రెడ్డి



హైదరాబాద్ , మేజర్న్యూస్: బంజారాహిల్స్ లోని రోడ్ నెంబర్ 1లో గల లేబుల్స్ పాప్- అప్ స్పేస్లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన పద్మశ్రీ అవార్డు గ్రహీత, భారతీయ కూచిపూడి నృత్యకారిణి డాక్టర్ పద్మజా ప్రారంభించారు. విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రోత్పత్తు లను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీ యమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు సందర్శించి, మరింత ప్రోత్సహించాలని పద్మజా రెడ్డి కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా పటాన్ పటోలా, బంధాని, బనారసి, మహేశ్వరి, జరీ కోట, చందేరి, కాశ్మీరీ నేత వస్త్రాలు, లక్నోవి, అజ్రక్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, కుర్తీలు, బెడ్షీట్లతో పాటు ఆభరణాలు వంటి 10 వేల రకాల వస్త్రోత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నేత కార్మికులను ప్రోత్సహించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని వివరించారు.

## గాయకుడు పాకాల కొండయ్యకు ఘంటసాల గానసభ పురస్కారం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గాయకుడు రంగస్థల నటుడు పాకాల కొండయ్యను ఘంటసాల గానసభ ఆత్మీయంగా సత్కరించారు. బాలు 79వ జయంతి సభ త్యాగరాయగానసభలో జరిగింది. ఘంటసాల ఎస్పీ బాలు స్మారక జీవన సాఫల్యపురస్కారాన్ని పాకాల కొండయ్యకు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాటల విభావరి జరిగింది. కమలాశాస్త్రి,జెస్సీ,నిషిజ రమణి, పి.రవీందర్ పాటలను పాడారు . ఇందిరాదేవి, పి.సుధ వ్యాఖ్యానం అందించారు.హృషికేష్,వాణికుమారిలు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## విశిష్ట సేవా కీర్తి పురస్కారాల ప్రదానం..



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః వైయస్శర్మ వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో37యేళ్ళుగా (1988-1925) కళాసేవ చేస్తుంది.కళాసమాఖ్య రాష్ట్రస్థాయి విశిష్ట సేవాకీర్తి పురస్కారాలను ప్రదానం చేసారు. ఈ వేడుక త్యాగరాయగానసభలో జరిగింది.సినీగీతాలు,కవిసమ్మేళనం నిర్వహించారు.సుప్రియ సంస్థప్రధానకార్యదర్శి ఈ పండుగను సమన్వయం చేసారు.

## అందరి సహకారంతో ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం

**మొదటి పేజి తరువాయి** :బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్,కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్,జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి,స్థానిక అమీర్ పేట బిజెపి కార్పొరేటర్ కేతినేని సరళ మాట్లాడారు.వారు మాట్లాడుతూ అమ్మవారి కల్యాణోత్సవానికి లక్షలాది మంది భక్తులు రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి తరలి వస్తారని చెప్పారు.వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.ఎంతో గొప్పగా నిర్వహించే అమ్మవారి కల్యాణంలో పార్టీలకు అతీతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జోగినీలు, శివసత్తులకు దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు.జూలై 2న నిర్వహించే రథోత్సవంలో ఎలాంటి ఆంక్షలు పెట్టవద్దని పోలీసు అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన,వివిధ శాఖల ఉన్నతాధికారులు,దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ సాయిబాబా గౌడ్ తదితరులున్నారు.

## నియోజకవర్గంలోని అన్ని కాలనీల సమగ్ర అభివృద్ధే ధ్యేయం

### శేరిలింగంపల్లి,కొండాపూర్ లలో యూజీడీ పనులకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లు శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృాఎద్ధి పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృాఎషి చేస్తుందని పీఏసీ చైర్మన్ , శాసన సభ్యులు అరెకపూడి గాంధీ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి,కొండాపూర్ డివిజన్ ల పరిధిలోని మసీదు బండ సుమధుర హారిజన్ , శ్రీ రామ్ నగర్ బ్లాక్ మరియు రాఘవేంద్ర కాలనీలలో రూ. 1 ఒక కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృాఎషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారుల మేనేజర్ సందీప్ మరియు నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లోని వైశాలి నగర కాలనీలో సోమవారం స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ చేతుల మీదుగా నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ మాట్లాడుతూ వైశాలి నగర్ కాలనీలో సిసి రోడ్డు పనులను 8 లక్షల 85 వేల రూపాయలతో ప్రారంభించినట్లు పనులను నాణ్యత ప్రణాళికతో చేయాలని కాంట్రాక్టర్లకు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తిరుమల్ రెడ్డి, అచ్యుత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారం అంటే చాలా ఇష్టం నా దగ్గర కలెక్షన్స్ చాలా ఉన్నాయి : నటి శ్రీ గౌరీ ప్రియ

### హరా గోల్డ్ & డైమండ్స్ ప్రారంభించిన గౌరీ ప్రియ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయం పక్కన హరా గోల్డ్ %డ% డైమండ్స్ ప్రీమియం జ్యువెలరీ షోరూమ్‌ను ప్రఖ్యాత నటి గౌరీ ప్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరీ ప్రియ మాట్లాడుతూ ఆభరణాలు కేవలం ఒక అనుబంధం మాత్రమే కాదు, ఇది ఒక భావోద్వేగం. ఈ గ్రాండ్ లాంచ్ లో భాగమైనందుకు నేను సంతోషిస్తున్నాను మరియు హరా వారి పనితనం, మోడళ్లు హస్తకళ మరియు చక్కదనంతో నిజంగా ఆకట్టుకున్నాయి, నాకు కూడా బంగారం అంటే చాలా ఇష్టం నా దగ్గర కలెక్షన్స్ చాలా ఉన్నాయి అని పేర్కొన్నారు. అసాధారణమైన సేవ, సమగ్రతతో చేయబడిన బంగారం మరియు ధృవీకరించబడిన వజ్రాలను అందించడానికి బ్రాండ్ కట్టుబడి ఉంది ప్రతి కస్టమర్ యొక్క ఆభరణాల కలను స్వచ్ఛత, విశ్వాసం మరియు అందాన్ని ప్రతిబింబించి సాకారం చేయడమే మా లక్ష్యం. మీ విలాసవంతమైన బంగారం మరియు వజ్రాల ఆభరణాల షాపింగ్ గమ్యస్థానం ఇది అని హరా గోల్డ్ %డ% డైమండ్స్ వ్యవస్థాపకురాలు షానిలా రెడ్డి తెలిపారు. గ్రాండ్ ఓపెనింగ్ ఆఫర్: ఈ నెల 16 నుంచి 18 వరకు 1. ఫ్లాట్ రూ : 22%ఖ% బంగారు ఆభరణాలపై గ్రాముకు 600/- తగ్గింపు, 2. డైమండ్‌బిపై క్యారెట్‌కు ఫ్లాట్ రూ. 46999/-, 3. పోల్కి ఆభరణాలపై మేకింగ్ %డ% వృధా ఉండదు, 4. పోల్కి ఆభరణాలపై 100% మార్పిడి అందిస్తున్నాం అని తెలిపారు.

## నేటి ఇందిరా పార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి : సిపిఐ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ఈ నెల 17న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపు నిచ్చా రు. సోమవారం వినాయక్ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మల్కాజిగిరి మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఏ.అశో క్, సీనియర్ నాయకులు పి.సత్యనారాయణ, మహిళా సమైక్య నాయకురాలు రొయ్యల గిరిజా కృష్ణమూర్తి, కె.ప్రభాకర్, బి.యాదగిరి, ఎస్.కె అజీజ్, జే వెంకటరమణ, సయ్యద్, యూసఫ్, వి.భూమయ్య, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యోగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంచుతుంది

### - ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, సూపరింటెండెం,ట్ డాక్టర్ పి. లక్ష్మీ దేవి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రతిరోజు యోగా తో మానవుని శారీరక మరియు మానసిక ఆరోగ్యం పెరుగుతుందని చార్మినార్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రి, సూపరింటెండెం,ట్ డాక్టర్ పి. లక్ష్మీ దేవి అన్నారు. యోగా ఒత్తిడి నిర్వహణ, మానసిక ఆరోగ్యం, మైండ్‌ఫుల్‌నెస్, బరువు తగ్గడం మరియు నాణ్యమైన నిద్రకు మద్దతు ఇస్తుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్, చార్మినార్, కోట్ల అలీజాలోని గవర్నమెంట్ సిటీ గర్ల్స్ హై స్కూల్‌లో విద్యార్థుల కోసం యోగా ఓరియంటేషన్ సెషన్ ను డాక్టర్ పి. లక్ష్మీ దేవి ప్రారంభించారు. దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ యోగా సెషన్‌లో వివిధ యోగా ఆసన పద్ధతులు మరియు వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. యోగా పిల్లల శరీరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని, యోగా క్రమశిక్షణను నేర్పుతుందని మరియు కోపాన్ని తగ్గిస్తుందని తెలిపారు. పిల్లలు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి శారీరక మార్గాన్ని అందించడం ద్వారా తరగతి గదిలో సవాలుతో



కూడిన ప్రవర్తనలను యోగా తగ్గిస్తుందని డాక్టర్ పి. లక్ష్మీ దేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.గోపాలి, ఎం. గీతాంజలి, కె. సాయి ప్రియ, రచనా బిస్వాస్, ఎస్. స్వర్ణ లత. మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాగసప్తస్వరం 40వ వార్షికోత్సవం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :డా. వీరపనేని పద్మ కే.సర్వమంగళ గౌ రి డా.శరత్ జ్యోత్స్నారాణి పీ.పద్మావతి డా. బి.విజయ భాస్కర్ డా.రమ్య. .జ్యోత్స్నా రావు లను సత్కరించారు.సంస్థ 40 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుక జరిగింది.వివిధ సామాజిక అంశాలపై సన్నాన గ్రహీతలు ప్రసంగించారు.ఎమ్మెల్సీ ఎస్.వాణీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వోలేటి పార్వతీశం శ్రీమణి సి.రామ కృష్ణ లు అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం త్యాగరాయ గానసభ లో జరిగింది.ఈ పండుగలో గాయని ఆమని పాడిన పా ట లు మధురంగా సాగాయి. కస్తూరి అలివేలు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సైదాబాద్ డివిజన్ లోని కరణ్ బాగ్ కాలనీ, భూ లక్ష్మి నగర్ హరిజన బస్తీలలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సోమవారం సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్నకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో ఘనంగా జరిగే బోనాలు ఉత్సవాలు సైదాబాద్ డివిజన్ లోని ఆలయాలను బస్తీలలో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరడం జరిగింది.

## హెూమం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సువర్ణ భారతీ గో శాల లో చండీ యాగం నిర్వహించిన తత్వం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ సిద్ధార్థ శర్మ ఆధ్వర్యంలోమోదీ 11 ఏళ్ల పాలన సందర్భంగా దేశం అంతా కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో హోమం జరిగింది. జ్యేష్ఠ పౌర్ణమి, వట సావిత్రి పండుగ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, బీజేపీ సీనియర్ నేత మీనాక్షి గిరిధారి, కళ్యాణి, ఇతర భక్తులు ఇందులో. పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO. 396 OF 2025

Between:
Vincent Lawrence ...Plaintiff
AND
The Tahsildar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District At Abdullapurmet & another ...Defendans
To
All concerned ... Defendant No.2

NOTICE

That the above named Plaintiff filed the above suit for Declaration to declare him as legal heir of deceased Lillian Bishop @ Lillian Philomena Bishop, who died intestate on 20-06-2014 due to ill-health by leaving behind the Plaintiff as her legal heir and successor to succeed her estate against you and another and the said suit is posted on 18-06-2025 for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar on 18-06-2025 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence.

SCHEDULE 'A' PROPERTY

All that piece and parcel of Plot No.8 in Block No.B in Sy.No.164 to 166, admeasuring 200 sq. yards or 167.23 sq. meters, situated at Koheda village, Abdullapurmet (Previously Hayathnagar) Revenue Mandal, Ranga Reddy District and bounded by: NORTH: Plot No.7 SOUTH : Plot No.9, EAS: 33' wide Road WEST: Plot No.13

SCHEDULE 'B' PROPERTY

All that piece and parcel of Open place in Sy.No.173, Plot Nos.298 and 299 admeasuring 200 sq. yards or 168.00 sq. meters total 1800 sq. feets situated Annaram Jinnaram Mandal, Medak District under Grampanchayath Annaram village and bounded by: NORTH: Plot No.300,SOUTH: Plot No.297, EAST: 30' wide Road, WEST: Plot No.285 & 284

(BY ORDER OF THE COURT)
(CH. DHANANJAIAH) Advocate
H.No.5-5-38/1, Kranthi Hills, Vanasthalipuram, Hyderabad
Counsel for the Plaintiff
Phone No.7730859183

# ప్రతి ఒక్కరు మన తల్లిపేరుపై మొక్కనాటాలి : మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 16) : ప్రతి ఒక్కరు మన తల్లిపేరుపై మొక్కనాటాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా సోమవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్ వార్డులో బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్ హాజరై మొక్కలు నాటారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ రైతుల పక్షపాతి

## రైతు భరోసాతో ప్రతిపక్షాల విమర్శలకు చెక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దింది శశిధర్ రెడ్డి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. రైతులకు ప్రతి ఒక్కరికి రైతు భరోసా బ్యాంకు అకౌంట్లో పడనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల సాగర్ రింగ్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ రెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ వల్ల లక్షలాది రైతన్నలు రుణ విముక్తిని చేసిందన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ పదే పదే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్తు ఉండదని ప్రజలు ఓట్లు వేసి మోసపోతారని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ హామీలను నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు నేడు 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ధాన్యం దిగుబడి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవ్వడమే కాకుండా ప్రభుత్వం వేగంగా ధాన్యం సేకరించినట్లు తెలిపారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్కు 500 రూపాయలు అదనంగా చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 1300 కోట్ల రైతన్నలకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. ఈసారి సీజన్ రాకముందే రైతన్నల పెట్టుబడినీ దృాఎష్టిలో ఉంచుకొని ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున రైతు భరోసా కింద ప్రతి రైతు ఖాతాలో డబ్బులు వేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రైతులకు అండగా ఉంటుందని నిరూపించినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని విమర్శలు చేసినా అవన్నీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పి మూడవసారి ఎన్నికలకు పోయేముందు అది తు తు మంత్రంగా అమలు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకున్న వారికి ఫ్రీ కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను దివాలా తీసింది అని దానిని అధిగమించి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, అనసూయ, రోహిత్, నరేందర్, అమీర్, సాయి రామ్, రీత్విక్, కిషోర్, షాకీర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం

- అన్న దానం ఆకలి తీరుస్తుంది
- విద్యాదానం జీవితాన్నిస్తుంది
- రక్తదానం నిండు ప్రాణాన్ని నెలబెడుతుంది
- అన్న దానాల కంటె రక్త దానం మిన్న
- స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు సంస్థల ఆధ్వర్యంలో తలసీమియా బాధితుల కోసం అదివారం వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం భవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యువతి యవకులు స్వచ్చందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అన్నదానం ఆకలి తీరుస్తుంది, విద్యాదానం జీవితాన్ని స్తుంది, రక్తదానం నిండు ప్రాణాన్ని నెలబెడుతుందన్నారు. అన్ని దానాల కంటె రక్తదానం మిన్న ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన సంస్థల నిర్వాహకులను అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సంజయ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్ యాదవ్, డా. సురేందర్, కైఫ్, శ్రీధర్, అభి, వలి, రాజేష్, రామిరెడ్డి, సందీప్, పవన్‌కుమార్, అజయ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ అడ్మిషన్లకు ఆహ్వానం

హయత్ నగర్, మేజర్ న్యూస్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ కోర్సుల్లో చేరడానికి అడ్మిషన్లు జరుగుతున్నాయని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఓపెన్ డిగ్రీ సహాయ కేంద్రం కోఆర్డినేటర్ నరసయ్య తెలిపారు. అడ్మిషన్ కు ఆగస్టు 13 చివరి తేదీ అని, ఆయా కోర్సుల్లో చేరడానికి, విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను : .. లో పొందుపర్చినట్లు వెల్లడించారు. ఇంటర్మీడియెట్, నేషనల్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్ పూర్తి చేసిన వారు, తెలంగాణ ఓపెన్ ఇంటర్ పాస్ అయిన వారు, పాలిటెక్నిక్ రెండు సంవత్సరాల ఐటీఐ కోర్సులలో 2025 వరకు పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ పొందొచ్చని సూచించారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియం లలో చదవవచ్చునని తెలుపుతూ హయత్ నగర్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగిన వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ద్వితీయ మరియు తృాఎతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజు కూడా 13 ఆగస్టు 2025 వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 7382929771 ను సంప్రదించాలని సూచించారు.

# అక్రమ నిర్మాణాలపై అలసత్వమెందుకు? : పాలబిందెల శ్రీనివాస్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఎందుకంత అలసత్వమని, సంవత్సరాల తరబడి అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్, ప్రగతినగర్, బాచుపల్లి లో జరుతున్న అక్రమ నిర్మాణాల పై మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యక్రమ ంలో నిర్వహించిన ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు అక్రమాలపై పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక అక్రమ నిర్మాణలు, అక్రమ షెడ్లు, రోడ్డుల కబ్జాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రైవేటు భూమి ప్రక్కన ప్రభుత్వ భూమి ఉంటే దానిని కలుపుకొని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న.. రెవిన్యూ అధికారులు వాటి పై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులువు కుంటు న్నారని, వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదని వారు ఆరోపించారు. అలాగే ఎలాంటి పర్మిషన్ లేకుండా జీ+6 బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై నిజాంపేట్ మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు అలాగే నిజాంపేట్ మున్సిపల్




అధికారులు అక్రమ నిర్మాణలపై వెంటనే స్పందించి కేవలం నోటీసులకే పరిమితం కాకుండా వాటి పై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తును నిరసన కార్యక్రమలు నిర్వహిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశీ. యాదయ్య, బి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిస్తాం




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాటానికి కృాఎషి చేస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలియజేసారు. సోమవారం కత్బులపూర్ గాజులరామారం సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెఎంసి మొత్తం 4 వినతిపత్రాలు తీసుకోవటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగం 2, ఇంజనీరింగ్ విభాగం 1, శానిటేషన్ విభాగం 1, గాజులరామారం సర్కిల్ 26 లో మొత్తం 15, దరఖాస్తులు స్వీకరించటం జరిగింది. ఇంజనీరింగ్ విభాగము 9, శానిటేషన్ విభాగము 1, టౌనప్లానింగ్ విభాగము 4,ఎలక్ట్రికల్ 1 దరఖాస్తులు స్వికరించటం జరిగింది. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి సమస్యల పరిస్కారం దిశగా చెర్యలు తీసుకుంటామని తెలిపారు.

# తల్లి కూతుర్ల మిస్సింగ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: తల్లి ఇద్దరు కూతుర్లను మిస్సింగ్ అయిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పెద్ద అంబర్ పేట, సాయి నగర్ కాలనీకి చెందిన తుమ్మలపల్లి రవీందర్ రెడ్డికి మానసతో 20 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వారికి సుశ్రుత, తేజస్వి అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కాగా, తుమ్మలపల్లి రవీందర్ రెడ్డి నెల రోజుల క్రితం తిరుమలగిరి సూర్యాపేట జిల్లాకి వెళ్లాడు. 10 రోజుల తర్వాత భార్యకి ఫోన్ చేసి వేసవికాలం సెలవులు కదా పిల్లలని తీసుకొని వాళ్ళ సొంత ఊరు అయిన నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రేవల్లికి వెళ్ళమనగా మానస వెళ్లను అని వారించింది. దాంతో రవీందర్ రెడ్డికి కోపం వచ్చి డబ్బులు పంపడం ఆపేశారు. కాగా, రవీందర్ రెడ్డి ఈ నెల 11న ఇంటికి వస్తున్నానని మానసకి చెప్పి ఆ రోజు మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉంది. మానస, ఇద్దరు కూతుళ్ళ గురించి ఇంటి యజమానిని అడగగా వాళ్ళు బట్టలు సర్దుకుని వెళ్లినారని తెలిపాడు. చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## స్కూల్ ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో స్కూల్ ఆటో డ్రైవర్లకు ఓవర్లోడ్ పై అవగాహన సదస్సు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంతోష్ నగర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ హాజరయ్యారు. ఈ క్రమంలో స్కూల్ ఆటో డ్రైవర్స్ తో మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ని పాటిస్తూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా విద్యార్థులను స్కూల్ నుండి ఇంటి వరకు జాగ్రత్తగా దింపాలని సూచించారు. ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ స్కూల్ ఆటో డ్రైవర్లకు మీ ఆటోలో విద్యార్థులను ఎప్పుడూ ఓవర్లోడ్ చేయవద్దు అనే దాని గురించి అవర్నాస్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. ఆటోను ప్రారంభించే ముందు 6 మంది విద్యార్థులు మాత్రమే సరిగ్గా కూర్చున్నారని అన్ని ట్రాఫిక్ నియమాలు మరియు సిగ్నల్లను పాటించాలి త్వరిత డ్రైవింగ్ మరియు ఆకస్మిక మలుపులను నివారించండి. మీ వాహనాన్ని మంచి స్థితిలో ఉంచండి, ముఖ్యంగా బ్రేక్లు మరియు లైట్లు. ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఉండే విధంగా చూసుకోవాలని ఇన్స్పెక్టర్ మొహమ్మద్ ఆసిఫ్ తెలిపారు.

# ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆటో డ్రైవర్ల హర్షం

- కొత్తగా ఆటో రిక్షా పర్మిట్లు జారీ, రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రతిపాదన పై హర్షం
- ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు
- తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మహానగరంలో నూతన ఆటోలకు పర్మిట్ల జారీ తో పాటు రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంగాల జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో వివిధ సంఘాల ఆటో జేఏసీ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్ల సంఘాల జేఏసీ కన్వీనర్ బి.వెంకటేశం (ఎఐటియుసి), వి.మారయ్య, మహేష్ (బిఆర్‌టియు,) పి.శ్రీకాంత్, అజయ్‌బాబు (సిఐటియు), వి.ప్రవీణ్ (టియుసిఐ), ఎం.ఎ.సలీం, నజీర్, రఫీక్ (యుటిఎడిడబ్ల్యుఎ,) పి.రాంరెడ్డి (ఐఎఫ్‌టియు), పి. యాదగిరి (టీఎస్టీయూసీ) ఎస్.కె.పి. జమ (జిహెచ్ఎడియు) లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. వెంకటేష్ మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించామని, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, ఎమ్మెల్సీ ప్రో. ఏం. కోదండరాం లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచారని తెలిపారు. పలుమార్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో వారు చర్చలు జరిపి జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 60 వేల ఆటో రిక్షా పర్మిట్లు ఇవ్వడానికి ప్రభుత్వ జిఓ జారీకి కృషి చేసారని అలాగే రవాణా రంగ సంక్షేమ బోర్డు ఏర్పాటు ప్రతిపాదన ప్రకటింపజేశారని తెలిపారు. 2023 సంవత్సరం నుండి ఆటో మీటర్ చార్జీలు నాటి ప్రభుత్వాలు పెంచకుండా నిర్లక్ష్యం వహించడంతో ఆటో డ్రైవర్లు అనేక ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆటో మీటర్ చార్జీలు మినిమం ఛార్జి రూ.50/-, కిలోమీటర్ కు రూ. 20/- పెంచాలని, ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు హామీ ఇచ్చిన రూ.12.000/- ఆర్థిక సహాయం వెంటనే అందజేయాలని అలాగే ఆటో డ్రైవర్ల పొట్టకొడుతున్న ఓలా, ఊబర్, రాపిడోల బైక్ టాక్సీ లను నిషేదించాలని బి.వెంకటేశం విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, ఎండి. ఒమర్ ఖాన్, ఎస్కె. లతీఫ్, ఏ. బిక్షపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్ణన్‌ను కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అల్వాల్ కొత్తచెరువు, సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ మీద మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, సర్వాయ్ పాపన్న గౌడ్, ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్, ఎం.జె స్వామి ముదిరాజ్, పిఎస్ వెంకట్రావు తదితర మహనీయుల విగ్రహాలు పెట్టాలన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ భవనం కేటాయించాలని కోరారు. మచ్చబొల్లారం డివిజన్ రైల్వే బజార్ రైల్వే స్టేషన్ సమీ పంలోని కొత్తబస్తీ రైల్వే టన్నెల్ నాలా వెడల్పు చేయాలని కోరారు. వెంకటాపురం డివిజన్ లోని అశోక్ నగర్, మౌలాలి డివిజన్ లోని ప్రశాంత్ నగర్ , వినాయక్ నగర్ డివిజన్ లోని దీనదయాళ్ నగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లోని వసంత పురి కాలనీలలోని వార్డు కార్యాలయాలు స్థానికులు వినియో గించుకునేలా అందుబాటులోకి తేవాలని సూచించారు. నేరేడ్ మెట్ డివిజన్ ఆర్కేపురంలో ఆర్ యుబీ, ఆర్ ఓబీల నిర్మాణం చేపట్టాలని, సిఆర్ఎంపి రోడ్లు, రెండవదశ ప్రతిపాద నలు చేసి రోడ్లు నిర్మించాలని, జంక్షన్ డెవలప్ మెంట్ చేయా లని, అల్వాల్ లో ఫైర్ స్టేషన్, మల్కాజిగిరి ఆర్ కె నగర్ లో సబ్ స్టేషన్ పనులు చేపట్టాలని, బండ చెరువు నుండి వచ్చే వరద ఆనంద్ బాగ్ నుండి జెడ్ టీసి మీదుగా లాలా పేట వరకు బాక్స్ డ్రైన్ ప్రతి పాదనలు చేపట్టాల న్నారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ లోని సత్తిరెడ్డినగర్ నుండి తార్నాక డివిజన్ లక్ష్మీనగర్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, చెరువులను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు.



దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే తెలిపారు.

# మైనంపల్లి హన్మంతరావు సహకారంతో గ్రీన్ హిల్స్ కాలనీ అభివృద్ధి

## మాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు : గ్రీన్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు ఎలిమినేటి దశరథ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో అభివృద్ధి పనులు చేయించు కున్నామని, కార్పొరేటర్ చేసిన అభివృద్ధి ఏమీ లేదని గ్రీన్ హిల్స్ కాలనీ అధ్యక్షుడు ఎలిమినేటి దశరథ రెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ చేసిన అనుచిత వ్యాఖ్య లను ఆయనతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. కాలనీ వాసులు నాపై నమ్మకంతో నాలుగుసార్లు కాలనీ అధ్యక్షునిగా ఎన్నుకున్నారని, మరో నాలుగు సార్లు అయినా అధ్యక్షునిగా నన్నే ఎన్నుకుంటారని ఆయన చెప్పారు. మౌలాలి కార్పొరేటర్ గా సునీత యాదవ్ తో తమ కాలనీలో ఏ ఒక్క పని కూడా కాక పోవడంతో తామంతా మైనంపల్లి హన్మంతరావు వద్దకు వెళ్లి కాలనీలో అభివృద్ధి పనులు చేయించు కుంటున్నామని తెలిపారు.మా కాలనీ నుంచి మేమందరం జిహెచ్ఎంసి కి 100% ఇంటి టాక్స్ చెల్లిస్తున్నామని, కార్పొరేటర్ ఆమె సొంత డబ్బుతో, ఆమె ఆస్తులు అమ్మి ఏమై నా రోడ్లు వేయిస్తుందా...? అని ప్రశ్నించారు. ఏ కాలనీలో అధ్యక్షుడు ఎవరు, జనరల్ సెక్రటరీ ఎవరనేది కార్పొరేటర్ కు తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్ల కోసం మా కాలనీకి వచ్చావు., అదే విధంగా అభి వృద్ధి పనులు చేస్తాం అని ఎందుకు మా కాలనీకి రావడం లేదని కార్పొరేటర్ ను వారు ప్రశ్నించారు. మేము ఎంతో కష్టపడి మైనం పల్లి హన్మంతరావు దగ్గరకు వెళ్లి ఆయన సహాయంతో అభివృద్ధి పనులు చేయించు కుంటుంన్నటే నీవు మా కాలనీకి వచ్చి ఎందు కు కొబ్బరి కాయలు కొడుతున్నావు..? మా కాలనీ వాసులను ఎందుకు కించపరుస్తున్నా వని వారు అడిగారు. మా కాలనీలో మీ సొంత నిధులతో ఒక్క రోడ్డైన వేసినట్లు నిరూపిస్తే, ఆ రోడ్డుపైన మీ పేరుతో శిలా ఫల కం వేయించడానికి మేము సిద్ధంగా ఉన్నామ ని, మరోసారి నాపై అనుచిత వ్యాఖ్యలు చేసే ఊరుకునేది లేదని, నేను కూడా కాలనీకి ప్రథమ పౌరుడు అని గ్రీన్ హిల్స్ కాలనీ అధ్య క్షుడు ఎలిమినేటి దశరథ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశా ధికారి భాస్కర్, ఉపాధ్యక్షుడు రమణయ్య , శ్యామ్ రావు, శంకర్, రామరాజు, ఆనంద్, సుష్మ, జ్యోతి, గాంధీ, అశోక్, వై.వి రావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ కాలనీలో కార్పొరేటర్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీ స్విమ్మింగ్ పూల్ పక్కన ఉన్న రోడ్డు అభి వృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అధికారులను కోరారు. సోమవారం ఆమె, ఏఇ మధురిమతో కలిసి బృందావన్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికు లు మాట్లాడుతూ..బృందావన్ కాలనీ లో 40 ఇండ్లు ఉన్నాయని, ఇప్పటి వరకు ఇక్క డ ఎటువంటి అభివృద్ధి జరగలేదని తెలిపా రు. ఇంత వరకు కనీసం రోడ్డు కూడా వేయ లేదన్నారు. చిన్నపాటి వాన జల్లు కురిస్తేనే రోడ్డుపైన నడవడానికి కూడా చాలా ఇబ్బం దిగా ఉంటుందన్నారు. ఇకనైనా ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని వారు కోరారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ..
వెంటనే ఈ రోడ్డు పనులు చేపట్టాలని సంబం ధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో రేఖ ,వెంకటరమణ, శిరీష ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పరివర్తనాత్మక సివిల్ సర్వీసెస్ కోచింగ్ లక్ష్యంను విస్తరిస్తోంది



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ శిక్షణ పరంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖ సంస్థలలో ఒకటైన ఏఆర్ కె రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ , అశోక్ నగర్‌లో తమ నూతన కేంద్రాన్ని వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. ఫలితాల ఆధారిత శిక్షణ, వ్యూహాత్మక మార్గదర్శకత్వం మరియు విద్యా నైపుణ్యం ద్వారా ఆశావహులకు మెరుగైన శిక్షణ అందించే సంస్థ ప్రయాణంలో ఈ విస్తరణ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.విద్యా పరంగా అత్యున్నతమైన ప్రాంతంగా వెలుగొందుతున్న అశోక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ కొత్త కేంద్రం - ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపిఎస్ ) మరియు ఇతర ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులలో అధిక-నాణ్యత కలిగిన కోచింగ్ కోసం పెరుగుతున్న డిమాండ్ అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మకంగా ప్రారంభించబడింది. అత్యాధునిక మౌలిక సదుపాయాలతో మరియు అనుభవజ్ఞులైన విద్యావేత్తల బృందం మద్దతుతో ఏర్పాటుచేసిన ఈ కేంద్రం సివిల్ సర్వీసెస్ శిక్షణ పరంగా ప్రముఖ కేంద్రంగా అవతరించడానికి సిద్ధంగా ఉంది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పద్మభూషణ్ అవార్డు గ్రహీత మరియు భారత బ్యాడ్మింటన్ జట్టు ప్రధాన జాతీయ కోచ్ శ్రీ పుల్లెల గోపీచంద్ హాజరయ్యారు, సంస్థ లక్ష్యాన్ని ప్రశంసించారు.
ఏఆర్ కె గ్రూప్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. రామ్ రెడ్డి ఏఆర్ కె రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లిని కలిసిన టూరిజం ఎండీ వల్లూరు క్రాంతి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన వల్లూరు క్రాంతి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిశారు. డా. బీర్. అంబేద్కర్ సచివాలయంలో మంత్రిని కలిసి పుష్పగుచ్చం ను అందించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి క్రాంతికి మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# పలు స్వచ్ఛంద సంస్థల రక్త దాన శిబిరానికి అనూహ్య స్పందన

## రక్తదానం చేసిన యువతీ, యువకులు రక్తదాతలకు సర్టిఫికెట్ల పంపిణీ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తలసీమియా బాధితుల కోసం శ్రీ నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్, యువ కెరటం, ప్రభంజనం చేయూత ఫేస్‌బుక్ గ్రూప్, సేవ్ ఎర్త్ ఫౌండేషన్, వనస్థలిపురం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, తెలంగాణ ఎంబిసి సంక్షేమ సంఘం పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వనస్థలిపురం నివాసుల సంక్షేమ సంఘం భవన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ రక్త దాన శిబిరంలో యువతీ, యువకులు స్వచ్ఛందంగా హాజరై రక్త దానం చేశారు. ప్రాణాన్ని పోసేందుకు వైద్యుడే కాకుండా రక్తదాతగా మనం మారడం ద్వారా ఆపదలో ఉన్న నిండు ప్రాణాన్ని నిలబెట్టవచ్చని అందుకోసం సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మా నక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీనివాస్‌యాదవ్, డా.సంపత్‌కుమార్, డా. వేణు, డా. రమేష్‌బాబు, జెల్లా శ్రీనివాస్, డా. సురేందర్, కైఫ్, శ్రీధర్, అభి, సైదులు, వలి, రాజేష్, రామిరెడ్డి, సందీప్, పవన్‌కుమార్, అజయ్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని చేపట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలి

## శాంతి చర్చల కమిటి ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ






జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఆదివాసులను, మావోయిస్టులను అంతమొందించే ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని వక్తలు డిమాండ్ చేశారు. ఈనెల 17న ఇందిరాపార్క్‌లోని ధర్నా చౌక్ వద్ద శాంతి చర్చలు కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సోమవారం జవర్‌నగర్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఐ. సిపిఎం, బీఎస్పీ, ప్రజాసంఘాల నేతలతో కలిసి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి జి అనురాధ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ...అడవుల్లోని ఖనిజ నిక్షేపాలు, వనరులను కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు అమాయకులను పొట్టనపెట్టుకుంటున్న ఆపరేషన్ కగార్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న జరిగే మహదర్నాకు జవహర్‌నగర్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు దశరథ , వెంకటాద్రి, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకురాలు డి స్వరూప, బీఎస్పీ అధ్యక్షులు బిర్రు యాకస్వామి, ఇప్టూ జాతీయ అధ్యక్షులు షేక్ షావలి, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, ఎఐఎఫ్‌టియు నాయకులు మల్లేష్, టిజేఎస్ అధ్యక్షులు బద్రగామి ఆంజనేయులు, రచయిత , కవి ఎస్‌కె మీరా, పికెఎం పరమేష్, పిడిఎం నేత రవిచారి, క్రాంతి కళాబృందం వ్యవస్థాపకులు వెంకటాచారి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు యాదయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలై,1వ తేదిన బల్కంపేట శ్రీ ఏల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## అమ్మవారి కళ్యాణోత్సవ వేడుకలను తిలకించేందుకు విచ్చేసే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి-రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బోనాలను,బల్కంపేట అమ్మవారి కళ్యాణోత్సవం,రథోత్సవం వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని, ఈ వేడులకు విచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండ సంబంధిత అధికారలు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర రవాణా,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం అమీర్‌పేట్‌లోని చారిత్రాత్మకమైన బల్కంపేట శ్రీ ఏల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్లపై పోలీస్,రెవెన్యూ,ఆర్. అండ్ బి.,ఎండోమెంట్‌తోపాటు వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వివిధ విభాగాల అధికారులతో సమావేశ ఉత్సవాల ఏర్పాట్లపై శాఖల వారిగా రాష్ట్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జూలై,1న శ్రీ ఏల్లమ్మ దేవాలయంలో జరిగే కళ్యాణం,రథోత్సవం తదితర కార్యక్రమాలపై అధికారులు అప్రమత్తంగా ఉండి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎంతో పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గత సంవత్సరం ఏదురైన ఇబ్బందులు లేకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని,గర్భిణీ,చిన్న పిల్లలు,మహిళలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. గత సంవత్సరం బారికేడ్లు,క్యూ లైన్‌లో భక్తులకు ఇబ్బందులు తలెత్తాయని,సి.సి. కెమెరాలతో నిరంతరం భద్రతను పర్యవేక్షణ చేయాలని,విద్యుత్ సరఫరాలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు,జనరేటర్లను ఏర్పాటు చేయాలని,విద్యుత్ కేబుల్‌లు వ్రేలాడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్‌కోసం అదనంగా ప్రత్యేక సిబ్బంది,మొబైల్ టాయిలెట్స్‌ను ఏర్పాటు చేయాలని, మెయిన్ రోడ్డుపై లైటింగ్ డెకరేట్,పెద్ద లైట్స్ ఏర్పాటు చేయాలని,ఆలయ పరిసరా ప్రాంతాల్లో ఉచిత ప్యూరిఫైడ్ మంచినీటి సరఫరా ,అదనంగా వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హె ల్త్ క్యాంపులు,అంబులెన్సలను ఏర్పాటు చేయాలని,నిరంతరం లైవ్ సరఫరా,పబ్లిక్ అనౌన్స్‌మెంట్,భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయాలని,పోలీస్,రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు సమన్వయం చేసుకునిఅమ్మవారి కళ్యాణ మహోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవం,రథోత్సవం నాడు సమాచార శాఖ,పోలీస్,రెవెన్యూ,బల్దియా, దేవాదాయ శాఖ అధికారులు కంట్రోల్ రూమ్‌నుంచి మానిటరింగ్ చేయాలని,గత సంవత్సరం గుడి లోపల అభిషేకం జరుగుతుందే భక్తులను ఆపడంవల్ల కొంత తోపులాట జరిగిందని ఆయన గుర్తు చేశారు. భక్తులను అనుమతి ఇవ్వాలని, డి.జె.సౌండ్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తగిన నిర్ణయం తీసుకుందని, ఏలాంటి ఇబ్బందులు లేనంత వరకు సౌండ్ పెట్టుకుని ఆట ,పాట నృత్యం చేసుకోవాలన్నారు. బల్కంపేట శ్రీ ఏల్లమ్మ కళ్యాణం విజయవంతం చేయడానికి స్థానికులంతా ముందడుగు వేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎం.పి. అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,దేవాదాయ శాఖ కమీషనర్ వెంకట్‌రావు,కార్పొరేటర్ సరళ,పోలీస్,రెవెన్యూ,ఆర్. అండ్ బి.,దేవాదాయ శాఖ,విద్యుత్ తదితర శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 'శుభ స్వాగతం ప్రియ పరిపాలక'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃగోవింద్ మల్టీ టాలెంట్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలు 79వ జయంతిని పురస్కరించుకుని గానరత్న టి.గోవిందరావు ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి జరిగింది. జగదానంద కారక జయ జానకీ ప్రాణ నాయకా,శుభ స్వాగతం ప్రియ పరిపాలక శీర్షికన పాటల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. టి.సాయి కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. రాధారాణి, ఎస్.విజయ, లలితారావు,చంద్రతేజ ,టీఎస్ వాణి, కే.వర్ధిని,జి.శైలజ,వీఎస్‌సుందర్‌రావు పాల్గొన్నారు. ఆర్‌శైలజ-శ్రీనివాస్ కార్యనిర్వాహకులుగా ఉన్నారు.భక్తిగీత స్రవంతి(7) సంస్థ జి.కృష్ణప్రసాద్,బి.కృష్ణ,బి.నాగేంద్రరావులచే భక్తిగీతాల కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది.ఘంటసాల సంగీత సాధనాలయం ఆధ్వర్యంలో ఎప్పీ బాలు జయంతి సభ నిర్వహించారు. త్యాగరాయగానసభలోజరిగిన ఈ సభలో సత్యం కులకర్ణి, శ్రీనివాసమూర్తి,రమణమూర్తి, అంజన్,గౌరీనాయుడు,సంపత్‌కువార్,రాహుల్‌బాబు,వేణుగోపాలాచారి, నాగరాజు,సుబ్బరాయన్,భాషా ,రామలక్ష్మి, శశిరేఖ-పాటలను ఆలపించారు.కొండూరి రవికి వంశీ ఎస్పీ బాలు గ్లోబల్ మ్యూజిక్ అవార్డును బహుకరించారు.

## విశ్వకర్మ యువయాత్రకు సన్నాహాలుః విశ్వనాథుల పుష్పగిరి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈనెల 22న ట్యాంక్‌బండ్ శ్రీమద్విరాట్ పోతులూరివీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం నుండి శ్రీశైల దేవస్థానం వరకు బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాథుల పుష్పగిరి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. కూరెళ్ళ శివరామ్,సొల్లేటి ప్రభాకరాచారి, గ జ్జెల శ్రీనివాసాచారి,విష్ణువర్ధన్ ఆచారి, బి.శివకుమార్, కమ్మరి మహేశ్, పోలోజు లోకేష్ చారి, వడ్ల కమలాకరాచారి, అడుకోజు నరేశ్ చారి, పోలోజు కార్తీక్ చారి ఈ బైక్‌ర్యాలీని సమన్వయం చేస్తున్నారని పుష్పగిరి తెలిపారు.విశ్వకర్మ ప్రజాప్రతినిధులు, అధికారులు, విశ్వకర్మ సంఘాల నేతలు బైక్‌ర్యాలీకి సంఘీభావం తెలిపారని, బైక్‌ర్యాలీతోపాటు కార్లలో వచ్చేవారు కూడా వస్తారని తెలిపారు.22న మొదలయ్యే విశ్వకర్మల భారీర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాంనగర్‌కార్పొరేటర్ కే.రవిచారి బైక్‌ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించి సంఘీభావం తెలిపారు.

# ఇందిరానగర్‌లో పరిమితులు మించి నాలాను అనుకొని నిర్మాణాలు

## ఫిర్యాదులపై చర్యలు తీసుకోని అధికారులు




సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని ఇందిరా నగర్ రోడ్డు నం.1 లో ఇష్టాను సారంగా నాలాను ఆనుకొని పరిమితులు మించి నిర్మాణం కొనసాగిస్తున్నారు అని స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకొవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే హైడాకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



# హస్తం పార్టీలో కొత్త కమిటీల జోష్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : హస్తం పార్టీలో కొత్త కమిటీల జోష్ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నూతన కమిటీలు వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు ప్రతిపాదన జాబితాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయ సేకరణ సమావేశం సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి కెవిఆర్ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, అబ్జర్వర్ పారిజాత నర్సింహా రెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ కార్యదర్శి భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో నూతన కమిటీల ఏర్పాటు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కార్యకర్తలను గుండెలో పెట్టుకునే పార్టీ కాబట్టి కార్యకర్తలు, నాయకులు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. పార్టీ పదవులు అందిన, అందకపోయినా పార్టీ నాయకులు కార్యకర్తలు అధైర్యపడవద్దని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండి గుర్తింపుని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, బ్లాక్ నాయకులు, డివిజన్ నాయకులు, మున్సిపల్ పరిధి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహ రెడ్డి, దుర్గం భాస్కర్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న డివిజన్ కమిటీలు, మున్సిపల్ కమిటీలు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పదవుల భర్తీ గురించి ఆశావహులతో చర్చించారు. నియోజకవర్గ కో ఆర్డినేటర్లకు నాయకులు ఇచ్చిన దరఖాస్తులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ, టీపీసీసీ



ఆదేశాల మేరకు నియమించబడే నాయకులు పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తూ, రానున్న స్థానిక ఎన్నికలలో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలువునిచ్చారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు అన్నదానం చేసిన ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ వ్యవస్థాపకులు,టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి టి.ఎన్.జి.ఓ. సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీఅసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకట్,ఎం.సత్యనారా యణగౌడ్,ఉపాధ్యక్షులు టి. పర్వతాలులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి,సుమారు వెయ్యి మంది రోగుల సహాయకులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యూనియన్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,జిల్లా ప్రతినిధులు ఖాలీద్, ముఖీమ్ ఖురేషి,,వైదిక్,బి.శివకుమార్, చంద్రశేఖర్,ఏ.పి.ఆర్.ఓ. మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా షరీఫ్,మహ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఫార్మాస్యూటికల్ పరిశోధనలో కె.మృణాళిని దేవికి పీహెచ్‌డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయ వంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని మృణాళిని దేవి కోటగిరిని డాక్టరేట్ వరించింది. అల్జీమర్స్ వ్యాధి నివారణలో యాంటీ-యాంజియోజెనిక్ చర్యను ప్రేరేపించే ఫైటోకెమికల్ మాడ్యులేషన్ పై ఆమె అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మృణాళిని పరిశోధన ఆంజియోజెనిసిస్ తో ముడిపడి ఉన్న అయాన్ ఛానెల్ లను నిరోధించడంలో మొక్కల నుంచి ఉత్పన్నమైన ఫైటోకెమికల్స్ యొక్క చికిత్సా సామర్థ్యాన్ని అన్వేషించింది. ఇది అల్జీమర్స్ వ్యాధి పురోగతికి సంబంధించిన కీలక అంశం. ఆమె అధ్యయనం అయాన్ ఛానల్ బ్లాకర్లుగా పనిచేయడం ద్వారా యాంటీ-యాంజియోజెనిక్ లక్షణాలను ప్రదర్శించే మొక్కల సారాలలో నిర్దిష్ట సమ్మేళనాలను గుర్తించింది. ఈ పరిశోధనలు న్యూరోడీజెనరేటివ్ డిజార్డర్లకు, ముఖ్యంగా అల్జీమర్స్ వ్యాధికి లక్ష్యంగా, సైట్-నిర్దిష్ట చికిత్సల అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తాయి. భవిష్యత్తులో ఔషధ రూపకల్పన కోసం టెంప్లేట్లుగా పనిచేయడానికి రసాయనికంగా సవరించిన ఫైటోకెమికల్స్ సామర్థ్యాన్ని పరిశోధన నొక్కి చెబుతుంది. డాక్టర్ మృణాళిని సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు,సిబ్బంది పలువురు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ మృణాళి ని విజయం,పరిశోధనా నైపుణ్యం, ఆవిష్కరణ, శాస్త్రీయ పురోగతి ద్వారా సామాజిక ప్రభావం పట్ల గీతం నిబద్ధతను నొక్కి చెబుతోందన్నారు.

## ముత్తూట్ ఉద్యోగి రివార్డుల కేసులో పోలీసులకు సహకరించని నిందితుడు

**దర్యాప్తుకు హాజరు కావాలని నిందితుడిని ఆదేశించిన హైకోర్టు**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి. రాజన్, ముత్తూట్ ఫైనాన్స్‌లో దక్షిణ భారతదేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ ,రామచంద్రన్ ఇద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ఉద్యోగి రివార్డుల మోసం కేసులో, దర్యాప్తు అధికారి ముందు తదుపరి విచారణకు జూన్ నెలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాజరు కావాలని కేరళ హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్లు గతంలో జరిగిన విచారణలో ఏమాత్రం సహకరించలేదని, ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేదని, దానివల్ల వారి కస్టోడియల్ విచారణ తప్పనిసరి అవుతోందని ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేయడంతో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీచేసింది. ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి. రాజన్, ముత్తూట్ ఫైనాన్స్‌లో దక్షిణ భారతదేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ రామచంద్రన్ ఇద్దరినీ ఎర్నాకులం టౌన్ దక్షిణ పోలీసు స్టేషన్‌లో గతంలో ఏప్రిల్ 15, 16 తేదీలలో విచారించారు.అప్పుడు సహకరించక పోవడంతో కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి పూర్తి సొంత సబ్సిడరీ అయిన ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో జరిగిన రూ. 11.92 కోట్ల అంతర్గత మోసం నేపథ్యంలో ఈ కేసు నమోదైంది. ఉద్యోగులకు ఇవ్వాల్సిన రివార్డుల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన ఘటన 2023 ఏప్రిల్ నుంచి 2024 నవంబర్ వరకు చోటు చేసుకుంది.

### స్వచ్ఛత, శుభ్రత నిర్వహించిన యూత్ కాంగ్రెస్ నేతలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వైట్ టీ షర్ట్ మూమెంట్లో భాగంగా యూత్ కాంగ్రెస్ నేత అభిషేక్ రెడ్డి హిమాయత్ నగర్ డివిజన్లో స్వచ్ఛత, శుభ్రత నిర్వహించారు. ఈ మేరకు సోమవారం హిమాయత్ నగర్ వై జంక్షన్, ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ సమీపంలోని సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల వద్ద స్వచ్ఛత ,శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే దంపతులను ఆయన యూత్ కాంగ్రెస్ ఇతర నేతలతో కలిసి పూలమాలతో అలంకరించారు. పార్టీ అధిష్టానం మేరకు మొదటివారం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత, శుభ్రతను నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

### 18న 42% శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా మహాదీక్ష



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 18న స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ధర్నా చౌక్ లో బీసీ నేతలతో కలిసి మహా దీక్ష నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ ప్రకటించారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఇతర బీసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రభుత్వం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని చెప్పి 18 నెలలు పూర్తయిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకుంటే న్యాయం కాదని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బీసీ బిల్లును రాజ్యాంగ రక్షణ కల్పించేందుకు పాటుపడాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రెండు రోజుల్లో పార్లమెంటులో చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వానికి బీసీ బిల్లుకు రక్షణ కల్పించడానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రాన్ని ఒప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సానిక సంస్థల ఎన్నికలు జరిపితే తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ,బీసీ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్, బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, అడ్వకేట్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ముదిరాజ్ జేఏసీ చైర్మన్ పి సుధాకర్, బోయ గోపి, ఉదయనేత, శివమ్మ ,పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ వి హనుమంతురావుకు జన్మదిన శుభాకాంక్షలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి హనుమంతరావు పుట్టినరోజు పురస్కరించుకొని కార్పొరేటర్ గద్దం మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ శాలువతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అధిష్టానానికి అత్యంత సన్నిహితుడుగా నడుచుకుంటున్న హనుమంతరావు తమ అందరికీ ఆత్మీయుడు అన్నారు. ఆయన రాజకీయ జీవితం నేటి యువతరానికి మార్గదర్శకమని చెప్పారు. బీసీ వర్గానికి చెందిన నేతగా కాంగ్రెస్ పార్టీలో అంచె లంచెలుగా ఎదిగిన గొప్ప రాజకీయ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, నాయకులు మహేష్, జాకీ, సందీప్, బిందియా ,అనూష ,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ప్రజావాణి సందర్భంగా ప్రజల నుండి వచ్చిన విన్నపాల పరిష్కారంలో జాప్యం చేయరాదని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో నగరం నలువైపుల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషనర్ కు విన్నవించారు. ప్రజలు విన్నవించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గ్రేటర్ వ్యాప్తంగా తమ సమస్యలను తెలియజేయడానికి, విన్నపం అందజేసిన నేపథ్యంలో అధికారులు కూడా వారి విన్నవించిన సమస్యను బాధ్యత తో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కారంలో సంబంధిత హెచ్ఓడి లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 74 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి 35, ట్యాక్స్ సెక్షన్ 7, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలకు 5 చొప్పున, ఎలక్ట్రికల్ విభాగం 4, యు.బి.డి విభాగం 3, హెల్త్, అడ్మినిస్ట్రేషన్, ట్రాన్స్ పోర్ట్ విభాగాలకు రెండు చొప్పున, ఎ.సి రెవెన్యూ, లేక్స్, యు.సి.డి, ప్రాజెక్ట్స్, హెచ్.ఎం.డబ్ల్యూ. ఎస్.ఎస్.బి, ఎ.సి లీగల్ చార్మినార్ జోన్ ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 2 ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 91 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 47, శేరిలింగంపల్లి జోన్ లో 18, సికింద్రాబాద్ జోన్ లో 14, ఎల్బీనగర్ జోన్ లో 7, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఆర్జీ అందింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, వేణుగోపాల్, యాదగిరి రావు, సత్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, నళినీ పద్మావతి, గీతా రాధిక, మంగతాయారు, సి.ఇ రత్నాకర్, విజిలెన్స్ అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ సి సి పి శ్రీనివాస్, ఆడిషనల్ సి సి పి లు వెంకన్న, గంగాధర్, ప్రదీప్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, యు బి డి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, హౌసింగ్ ఈ ఈ లు పి.వి రవీందర్, రాజేశ్వర రావు, అడ్వర్టైజ్మెంట్ ఆఫీసర్, ఫుడ్ సేఫ్టీ అధికారి ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆ బస్సులను పున:ప్రారంభించండి

## ఆర్టీసీ అధికార్లకు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి




చార్మినార్, మేజర్ న్యూస్:బహదూర్పురా నియోజకవర్గం దూద్ బౌలి నుండి నగరంలోని పల ప్రాంతాల్లో నడిచే బస్సుల్ని వునః ప్రారంభించాలని హైదరాబాద్ డియాట్రిక్ట్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజా శేఖర్ ను బహదూర్ వురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జీ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రం అందజేశారు. కరోనా పండెమిక్ సమయానికి ముందు వరకు దూద్ బౌలి నుండి కోటి, వనస్థలివురం, సికింద్రాబాద్ తో పాటు పలు ప్రాంతాలకు వెళ్ళడానికి 73, 72/ృ, 8 ృ/ బస్ సౌకర్యం ఉండేది కానీ కరోనా సమయంలో ఈ బస్ సౌకర్యాలని నిలిపివేశారని దీన్ని వునః ప్రారంభించాలని వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. సుమారు 4 సంవత్సరాల నుండి దూద్ బౌలి పరిసరాల ప్రాంతాల ప్రజలు కోరుతూనే ఉన్నారని ఈ బస్ సౌకర్యాలు లేక ఇక్కడి ప్రజలు సుమారు 1.5 నుండి 2 కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నదని, దీని దృఎశ్య ఇక్కడ బస్ సౌకర్యం వునః ప్రారంభించాలని ఆర్టీసీ హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజా శేఖర్ ను వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎండీ ఫలక్నుమా డిపో మేనేజర్ కు తక్షణమే దీనిపైనా ఎంక్వయిరీ చేసి బస్సుల్ని నడపాలని ఆదేశాలు జారీచేసినట్లు వులిపాటి రాజేశ్ కుమార్ తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఐ&పిఆర్ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక

హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. ప్రియాంక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రియాంకను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. స్పెషల్ కమీషనర్ గా ఉన్న డా. హరీష్ ను తెలంగాణ జెన్కో ఎం.డి గా బదిలీపై వెళ్లగా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ డిప్యూటీ సెక్రటరీగా ఉన్న సి.హెచ్. ప్రియాంక ను సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ సెక్రటరీగా, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ తోపాటు తెలంగాణా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డీ గా ఆమె భాధ్యతలను స్వీకరించారు. ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్, మీడియా అకాడమీ అధికారులు ప్రియాంకను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అదేవిధంగా జెన్కో ఎం.డి గా వెళ్లిన డా. హరీష్ కు ఘనంగా వీడ్కోలు పలికారు. స్పెషల్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాచార శాఖ కార్యక్రమాల, పనితీరుపై అధికారులతో సమీక్షించారు.



# అంబర్ పేట్ ఎస్టీపీని సందర్శించిన ఎండీ అశోక్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఎస్టీపీల నిర్మాణ ప్రాజెక్టు ప్యాకేజ్-1లో భాగంగా అంబర్ పేట్ లో నిర్మిస్తున్న 212.5 ఎమ్మెల్డీ సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్(ఎస్టీపీ) నిర్మాణ పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్, ఆర్వీ కర్ణన్, ఎంఆర్డిసిఎల్ ఎండీ నర్సింహా రెడ్డి, జలమండలి ఈడి మయాంక్ మిట్టల్ లతో పాటు వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించారు.తుది దశలో ఉన్న పనుల్లో వేగంపెంచి రెండు మూడు రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేయాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశిం చారు.ఎస్టీపీల నిర్మాణంలోని వివిధ దశలో జరుగుతున్న పనులను పరిశీలి ంచారు.అలాగే అంతర్గత రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచా లని ఎండీ పేర్కొన్నారు. మిగిలిపోయిన సివిల్ వర్క్‌లు, సుందరీకరణ కోసం గార్డెనింగ్, ల్యాండ్ స్కేప్, పెయింటింగ్ పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ఎస్టీపీని ప్రారంభానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు.ఎస్టీపీల నిర్మాణంలో భద్రత విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండొద్దని పేర్కొన్నారు. కార్మికులు కచ్చితంగా భద్రతా పరికరాలను వినియోగించేలా చూడాలని చెప్పారు. ఎస్టీపీల నిర్మాణం జరుగుతున్న ప్రదేశాల్లో తగు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, సుజాత, జీఎం సుబ్రహ్మణ్యం జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు ఉన్నారు.

# జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష



మియాపూర్,మేజర్ న్యూస్ : వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని , యుద్ధప్రాతిపదికన అభివృఎద్ధి పనులు చేపట్టాలని అధికారులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సోమవారం మియాపూర్ క్యాంపు కార్యాలయంలో ఆయన జిహెచ్ఎంసి, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మాదాపూర్, మియాపూర్, హఫీజ్పేట్, చందానగర్ డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలకు పరిష్కారాలు, చేపట్టిన పలు అభివృఎద్ధి పనుల తో ప్రజల ఇబ్బందులను తీర్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,జిహెచ్ఎంసి అధికారులు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ ,డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ,గత అనుభవాలను దృఎష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు ,నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా, నాలాలలో పేరుకుపోయిన చెత్త చెదారం ను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని అన్నారు.కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి డీఈలు శ్రీదేవి , దుర్గాప్రసాద్ ఏఈ ప్రశాంత్,ఏఈ లు ప్రతాప్, సంతోష్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ.లో ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిప్‌షిప్ మేళాను ప్రారంభించిన కేంద్ర మంత్రి జయంతి చౌదరి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃమల్లేపల్లి ఐ.టి.ఐ.లో ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళాను పి.జి లా కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి జయంతి చౌదరి,ఐ.టి. శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబులు పాల్గొని మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ వైధార సంస్థలు పాల్గొన్నారు. వీటిలో 3540 ఖాళీలకుగాను 3750 మంది విద్యార్థులు హాజరుకాగాఈ,వారిలో 2890మందిని పరిశీలన ఉంచారు. ఈ మేళాను దిగ్విజయం చేయడానికి ఉద్యోగులందరు వారి,వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏలాంటి ఇబ్బందులు ఏదుర్కొకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ప్రధాన మంత్రి అప్రెంటీషిప్ మేళాను ప్రతి ఏటా నిర్వహిస్తామని,విద్యార్థిని,విద్యార్థులకు తగిన నైపుణ్యాన్ని మెరుగుపరుస్తున్నట్లు మల్లేపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపాల్ డి. శైలజ తెలిపారు. ఈ మేళా ప్రారంభోత్సవ వేడులకు ముఖ్య అతిథిగా పార్లమెంట్లు సభ్యులు ఆర్. కృష్ణయ్య,ఈటెల రాజేందర్‌లుకూడ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఎస్. రాజా,ట్రైనింగ్ ఆఫీసర్లు ఎం.బి. కృష్ణ యాదవ్,మల్లేష్,శ్రీనివాస్,సోమ శ్రీనివాస్,బాలమణి, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ,సూపరింటెండెంట్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి: కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కోరారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు రాబోయే వర్షాకాలాన్ని దృుఎష్టిలో ఉంచుకొని సోమవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిరి గార్డెన్ వద్దముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ప్రారంభించారు. చిన్న, పెద్ద చర్లపల్లి, బి.యన్ రెడ్డి నగర్, వాసవి శివనగర్, ఇందిరా నగర్ తదితర కాలనీలలో పారిశుద్ధ్య సిబ్బంది వీధులను శుభ్రం చేసి, ప్రత్యేక వాహనా ల ద్వారా చెత్త, గ్రీన్ వేస్ట్ తొలగించారు. రోడ్డు పక్క నున్న పిచ్చి మొక్కలు, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ... ప్రజలు తమ ఇండ్లు, వ్యాపార స్థలాల నుండి వెలువడే చెత్తా చెదా రాన్ని, ఇంటి నిర్మాణ వ్యర్థా లను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా జిహెచ్ఎంసి ఆటో వారికే అందించాలని సూచించారు. తద్వారా వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు, విష జ్వరాల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చన్నారు. ఇందుకు ప్రజలు సహకరిం చాలని కోరారు. ఇంటి పరిసరాలలో నీరు నిలవ కుండా, దోమలు వృుఎద్ధి చెందకుండా చూసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, శానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, యు. బి. డి సూపర్వైజర్ నరేష్ రామ్ కి సంస్థ నుంచి సూపర్వైజర్ నవీన్ రెడ్డి, అనిల్, నరసింహారెడ్డి పారి శుద్ధ్య సిబ్బంది, జవాన్లు రాజన్ సుధీర్,ఎస్ఎఫ్ఏలు, నరేష్, రాజ్ కుమార్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు

## ఎఫ్వై 25లో ఎఫ్జిఐఎల్ఐకి ప్రభంజనవంటి వ్యాపార వృద్ధి

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఫ్యూచర్ జనరలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ (ఎఫ్జిఐఎల్ఐ) సంస్థ 202425 ఆర్థిక సంవత్సరానికి (ఎఫ్వై 25) చెందిన వ్యాపార మరియు ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. వ్యక్తిగత కొత్త బీమా ప్రీమియం ఎఫ్వై 24లో ఛ398 కోట్లుగా ఉండగా, ఎఫ్వై 25లో ఇది 19 శాతం వృుఎద్ధి చెందడంతో 476 కోట్లకు చేరుకుంది.ఎఫ్వై 25లో మొత్తం కొత్త వ్యాపార ప్రీమియం 1,192 కోట్లకు చేరింది. గత ఏడాది ఇది 609 కోట్లు మాత్రమే. గుంపు బీమా వ్యాపార ప్రీమియం గత ఏడాది 211 కోట్లుగా ఉండగా, ఈసారి 240 శాతం పెరిగి 716 కోట్లకు చేరుకుంది స్థూల వ్రాతపూర్వక బీమా ప్రీమియం కూడా ఎఫ్వై 25లో 2,511 కోట్లకు పెరిగింది, ఇది గత ఏడాది 1,811 కోట్లు. నష్టాలను గణనీయంగా తగ్గించుకున్న సంస్థ, ఈసారి కేవలం 6.4 కోట్ల నష్టాన్ని మాత్రమే ప్రకటించింది. గత ఏడాది ఇది 113.9 కోట్లు.వినియోగదారులకు అందుతున్న సేవలు మెరుగవుతుండటంతో, వ్యక్తిగత బీమాల క్లెయిమ్ పరిష్కార నిష్పత్తి ఎఫ్వై 24లో 96.08 శాతంగా ఉండగా, ఎఫ్వై 25లో ఇది 98.08 శాతానికి పెరిగింది. గుంపు బీమాలలో ఈ నిష్పత్తి 99.78 శాతానికి చేరింది.పునరుద్ధరణ బీమా ప్రీమియాలు 10 శాతం పెరిగి, 1,318 కోట్లకు చేరుకున్నాయి. గత సంవత్సరం ఇవి 1,201 కోట్లు. సంస్థ నిర్వహిస్తున్న మొత్తం ఆస్తుల విలువగా పరిగణించే ఎఏయూఎం (ఆసెట్స్ అండర్ మేనేజ్మెంట్) ఎఫ్వై 25లో 8,784 కోట్లకు పెరిగింది. గత ఏడాది ఇది 7,958 కోట్లు. ఫ్యూచర్ మిడ్క్యాప్ నిధి పేరుతో నడుస్తున్న ప్రముఖ ఈక్విటీ యూనిట్ లింక్డ్ బీమా నిధి గత ఐదేళ్లలో సీఏజీఆర్ (సంయుక్త వార్షిక వృుఎద్ధి రేటు) పద్ధతిలో 33 శాతం రాబడి సాధించింది. 2018 నవంబర్లో ప్రారంభమైన ఈ నిధి తన ప్రమాణ విలువను

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS

2.9 శాతం అధిగమించింది.సంస్థ మొత్తం బీమా రక్షణ విలువ (సమ్ అష్యూర్డ్) ఎఫ్వై 24లో 1,47,781 కోట్లుగా ఉండగా, ఎఫ్వై 25లో ఇది 9 శాతం పెరిగి 1,61,595 కోట్లకు చేరుకుంది. నూతన ఉత్పత్తుల ప్రారంభం, కార్యకలాపాల విస్తరణ, భాగస్వామ్యాల బలోపేతం, విభిన్న విభాగాల్లో వినియోగదారుల ప్రాప్యత పెంపు వంటి చర్యల ద్వారా సంస్థ తన మార్కెట్ స్థితిని బలోపేతం చేస్తోంది.ఈ సందర్భంగా ఎఫ్జిఐఎల్ఐ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు ప్రధాన కార్యనిర్వాహక అధికారి అలోక్ రుంగ్టా మాట్లాడుతూ . ఎఫ్వై 25లో మన సంస్థ సాధించిన అభివృుఎద్ధి గర్వకారణం. వినియోగదారులకే ప్రాధాన్యత ఇచ్చే మా దృుఎక్పథం, సాంకేతికతలో పెట్టుబడులు, పారదర్శక విధానాలు ఇవన్నీ కలిపి మాకు విశ్వసనీయతను తీసుకొచ్చాయి. జీవిత బీమా అందరికీ సులభంగా అందుబాటులోకి తేవడం, మార్కెట్లో కొనసాగుతున్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.

## స్వరాల జల్లు సంగీత ప్రేమికులకు చిత్రామృతం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత గాయని కేఎస్ చిత్ర తన మధుర గాత్రంతో సంగీత ప్రియుల్ని అలరి ంచారు. నగరంలోని అక్షయ కన్వెన్షన్ సెంటర్లో ఎన్ చాంట్, శ్రేయాస్ మీడియా సమర్పణలో నిర్వహించిన చిత్రామృుఎతం 2.0 సంగీత కన్సర్ట్ ఘనంగా జరిగింది. ప్రస్తుతం ఆమె కుడిచేతికి గాయం కావడంతో బ్యాండేజ్ పెట్టుకున్న ఏ మాత్రం అంతరాయం లేకుండా మూడు గంటల పాటు ఆరాధ్యంగా ఆలపించటం సంగీతంపై ఆమెకు ఉన్న అపారమైన ప్రేమను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో నువ్వు వస్తానంటే నేను వద్దంటానా, చిలకమ్మా చిటికేయంగ, జగదానంద తారక, ఏ శ్వాసలో వంటి ఎన్నో సూపర్ హిట్ పాటలు వినిపించి ప్రేక్షకుల హృుఎదయాలను తాకారు. దేశభక్తి గీతాలు ఆలపించి భారత జవాన్లకు ఈ కాన్సర్ట్ను అంకితం చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు మణిశర్మ, గాయని సునిత, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ తదితర సినీ ప్రముఖులు హాజరై కార్యక్రమానికి మధురానుభూతిని తెచ్చారు. సంగీతంతో నగరాన్ని మైమరపించిన చిత్రామృుఎతం 2.0 సంగీత ప్రేమికుల మదిలో నిలిచిపోయే అద్భుత సాయంకాలంగా నిలిచింది.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ తూర్పు కాలనీల వాసుల అభ్యర్ధన మేరకు సోమవారం బిఎన్రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్రెడ్డి సాహెబ్నగర్ – ఇంజాపూర్ ప్రధాన రహదారి వెంబడి జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అరవింద్రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి మంజూరు చేసిన పనులను గుర్తు చేశారు. ఇటి పనుల వలన గాయత్రినగర్ కాలనీకి సంపూర్ణంగా డ్రైనేజీ పనులు పూర్తవుతాయని ఇదివరకు గాయత్రినగర్ కమాన్ మీదుగా మారుతినగర్ వైపు ఉన్న ఔట్ లెట్లో వీలైనన్ని వీధులకి పూర్తి చేశామన్నారు. సాహెబ్నగర్ – ఇంజాపూర్ ప్రధాన రహదారిలో జరుగుతున్న ఇట్టి పనుల వలన తారు రోడ్డు దెబ్బతింటున్న దృష్ట్యా చాలా రద్దీగా ఉండే ఈ రహదారిని ఎమ్మెల్యే సుధీర్రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి డ్రైనేజీ పనులు పూర్తయిన వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ ఫేస్ –4 అధ్యక్షులు మనోజ్గౌరిశెట్టి, ఉపాధ్యక్షులు దయాకర్ ముదిరాజ్, యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేం దర్రావు, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, శ్రీ పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీశైలం, గౌరవాధ్యక్షులు సాంబయ్య, ఉపాధ్యక్షులు శేఖర్, గాయత్రినగర్ ఫేస్–2 మాజీ అధ్యక్షులు చందునాయక్, శ్రీ గాయత్రినగర్ మాజీ ప్రదాన కార్యదర్శి శ్రీశైలం, కాలనీ వాసులు డాక్టర్ విజయ్, వెంకటేష్ చితగుల, నవీన్, వెంకటేష్, గౌతం, భాను, శేఖర్, రాజేందర్గౌడ్ పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని కలిసిన రైతు సంక్షేమ సేవా సంఘం నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కేంద్ర నైపుణ్యాభివృుఎద్ధి, అంత్ర ప్రెన్యూర్షిప్ శాఖ మంత్రి జయంత్ చౌదరి హైదరాబాద్ కు వచ్చిన సందర్భంగా రైతు సంక్షేమ సేవా సంఘం నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారి లో రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమసాగర్ యాదవ్, ముఖ్య సలహాదారు బొద్దున బావూజి, కార్య దర్శి విశ్వనాథం, రమేష్, గొర్ల శ్రీనివాస్ యాద వ్,వంగల అశోక గౌడ్, ఆగమయ్య ముదిరా జ్, బలరాంయాదవ్, బి.శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ పట్ల టిడబ్ల్యూజెఎఫ్ హర్షం



కాప్రా, మేజర్ న్యూస్ : మేడ్చల్మల్కాజిగిరి జిల్లా లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి విజయ్ కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. 2025–26 విద్యా సంవత్సరానికి ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా నాయకులు కోరిన ఫలితంగాఈ ఉత్తర్వులను ఆమె జారీ చేశారు.ఈ సందర్భంగా టి డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో రాయితీ కల్పిస్తూ ఆర్డర్ జారీ చేసినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారికి ధన్యవాదాలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యు ఎఫ్ నాయకులు ఏన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండి హుస్సేన్, రేణు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయంలో పవర్ బోరు ప్రారంభం



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా ఓల్డ్ విలేజ్ లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయ ధర్మకర్తల కమిటీ ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలో నూత నంగా ఏర్పాటు చేసిన బోరు పనులను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. దాతల సహకారంతో నూతన బోరు వేయించడంతో నీటి సమస్య తీరిందని, ఈ సందర్భంగా దేవాలయ ధర్మకర్తల కమిటీని అభినందించారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తన దృుఎష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలి పారు. పదవులు శాశ్వతం కాదని, పదవి లేకున్నా ప్రజల్లో ఉండి ప్రజా సేవలో పాలుపంచుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఓ కృుఎష్ణమాచార్యు లు, మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారామ్ రెడ్డి, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, కొత్త అంజిరెడ్డి,ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, జిల్లా ఏఎంసీ డైరెక్టర్ పూర్ణ యాదవ్, మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలయ క్లర్క్ శ్రీనివాస్ గౌడ్, శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవా లయ ధర్మకర్తల మండలి సభ్యులు పి.బాబురావ్, పడమటి మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, జి సత్యనారాయణ, యు వినోద్, ఆలయ ప్రధానా ర్చకులు రవి మూర్తి శర్మ, కాంగ్రెస్ నాయకులు రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ ఫుడ్స్  రైతుకు సాధికారత, వినియోగదారుడికి విశ్వాసం






ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశంలో అత్యంత విశ్వసనీయమైన డెయిరీ సంస్థలలో ఒకటైన హెరిటేజ్ ఫుడ్స్ తమ 34వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, రైతులకు సాధికారతను, వినియోగదారులకు నమ్మకాన్ని అందించడంలో సాగిన దీర్ఘకాల ప్రయాణాన్ని స్మరించుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృాఎద్ధి శాఖల  మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ  హెరిటేజ్ ఫుడ్స్ దార్శనిక నాయకత్వం, నైతిక పరిపాలనకు నిదర్శనం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మారుస్తూ, లక్షలాది మందికి ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడంలో ముందుంది, అని ప్రశంసించారు. 1992లో  ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో స్థాపించబడిన హెరిటేజ్ ఫుడ్స్, ఆర్థిక సరళీకరణ కాలంలో రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గంగా నిలిచింది. న్యాయమైన ధరలు, పారదర్శక విధానాలు, అత్యాధునిక సాంకేతికత ఆధారంగా వ్యవస్థను నిర్మించింది. సంస్థ ఛైర్పర్సన్ అంగార వెంకట గిరిజా కుమార్ మాట్లాడుతూ సేవే మా చరిత్ర. రైతుల పట్ల, వినియోగదారుల పట్ల, దేశ పట్ల మా బాధ్యతను గుర్తుచేసుకుంటూ మేము ప్రతి నిర్ణయాన్ని బాధ్యతాయుతంగా తీసుకుంటున్నాం, అని తెలిపారు. సీఈఓ శ్రీదీప్ కేశవన్ మాట్లాడుతూ  విజన్ 2030 లక్ష్యంతో దేశంలోనే గౌరవనీయమైన డెయిరీ పోషకాహార సంస్థగా మారేందుకు మేము ముందడుగు వేస్తున్నాం, అని అన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్తుతం 9 వేల గ్రామాలకు పైగా విస్తరించి, రోజూ లక్షల లీటర్ల పాల సేకరణ, ఖచ్చితమైన చెల్లింపులు, పశువైద్య సేవలు, మహిళల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మూడు లక్షల మందికిపైగా రైతులకు ప్రతి పది రోజులకు చెల్లింపులు జరుపుతూ, నాణ్యత పరీక్షల ఆధారంగా పారదర్శక విధానాన్ని పాటిస్తోంది. సీఓఓ జే. సాంబ మూర్తి పేర్కొన్నట్లు తక్షణ విజయం కంటే స్థిరమైన వ్యవస్థల నిర్మాణమే మా దృాఎష్టి. హెరిటేజ్ హ్యాపినెస్ పాయింట్స్ ద్వారా వినియోగదారులకు మరింత చేరువవుతున్నాం, అన్నారు. దక్షిణ భారతదేశంలో 18 శాతం లాయల్టీ రేటు, 51 శాతం మార్కెట్ ట్రయల్తో వినియోగదారుల విశ్వాసాన్ని అందుకున్న హెరిటేజ్, పునరుత్పత్తి సామర్థ్యాలను విస్తరిస్తూ, విలువలకు కట్టుబడి ముందుకు సాగుతోంది.

# ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసేందుకు బిజెపి కృాఎషి

## – బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృాఎద్ధి చేసేందుకు బిజెపి కృాఎషి చేస్తుందని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం వారు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వసతులపై ఆరా తీశారు. అనంతరం బీజేవైఎం యువ నాయకుడు సోమనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, బీజేవైఎం నాయకులు అమరేష్, సాయిరాం గౌడ్, అవినాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ :  ప్రభుత్వ భూముల కబ్జాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం పత్తికుంట చెరువు ఆక్రమణపై పూర్తి ఆధారాలతో ప్రజావాణిలో కలెక్టర్ కు ఆకుల సతీష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ దుండిగల్ మండలం, బరంపేట గ్రామంలో సర్వేనెంబర్ 166/15 నందు 4.08 ఎకరాల లావణ్య పట్టా భూమి బొడ్డుల లక్ష్మయ్య, నరేష్, మహేష్ అనే వ్యక్తులకి ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. ఈ సర్వే నెంబర్ నందు మన్యం సత్యనారాయణ అనే వ్యక్తి రెవెన్యూ ఎన్వోసీ లేకుండా ప్రభుత్వ భూమిలో గెస్ట్ హౌస్ నిర్మాణంపై మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన నామమాత్రంగా కూల్చివేసి చేతులు దులిపేసుకున్నారని తెలిపారు. తక్షణమే లావణ్య పట్టా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ మన్య చౌదరికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు సర్వే నెంబర్ 283లో పత్తికుంట ఎఫ్టిఎల్ నందు సప్తపది ఫంక్షన్ హాల్, ఎస్సార్ కాలేజ్ భవనాలు ఆక్రమించుకొని నిర్మించడమే కాకుండా చెరువు నందు రోడ్డు వేయడంపై ఫిర్యాదు చేశారు.  2021లో సప్తపది ఫంక్షన్ హాల్ ని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారుల సమక్షంలో సీజ్ చేశారు.  ఆ సీజ్ ను తొలగించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కలెక్టర్ దృాఎష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, అరుణ్ రావు, చందు, పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వీహెచ్ జన్మదిన వేడుకల్లో తోలుపునూరి కృష్ణ భారీ ఏర్పాట్లు

## 80 కిలోల  కేక్ కట్ చేసిన విహెచ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు  వి. హనుమంత రావు జన్మదినాని  పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ  ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృాఎష్ణ గౌడ్  ఆయన పట్ల తనకున్న అభిమానంతో 80కిలోల  భారీ కేక్ ను విహెచ్ చేత కట్ చేయించారు. సోమవారం జరిగిన ఈ వేడుకల్లో వీహెచ్  మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన వంతు కృాఎషి చేస్తానని తెలిపారు. కష్టపడే వాళ్లకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. దానికి తానే ప్రత్యక్ష ఉదాహరణగా కార్యకర్తలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లక్ష్మణ్ యాదవ్, పిసిసి జనరల్ సెక్రెటరీ నాగభూషణం, పిసిసి ఉపాధ్యక్షుడు అప్సర్ యూసుఫ్ జాహీ, పంజాల వెంకటేష్ ,  శ్రీమంత్ గిరి,  అనిల్ కోటం,  నరేష్ గౌడ్ , రామ్మోహన్, వికాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పశువర్ధకశాఖ, క్రీడా యువజనశాఖ మంత్రి వర్యులుగా అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వాకిటి శ్రీహరిని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ సెక్రటరీ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికర ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి వెంకన్న స్వామి శాలువాతో సత్కరించి వెంకన్న స్వామి ప్రసాదాలు అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు ఎం. నరేందర్‌రెడ్డి, కె.వి.రమణ, సంపత్ కుమార్, మురళి ముదిరాజ్, నాగరాజు, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలలో యోగా ఓరియంటేషన్ కార్యక్రమం



చార్మినార్, మేజర్ న్యూస్: ఈరోజు హైదరాబాద్లోని చార్మినార్లోని గుల్జార్ హౌస్లోని కోట్ల అలీజాలోని ప్రభుత్వ నగర బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం యోగా ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా హైదరాబాద్లోని రికాబ్ గంజ్లోని ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాలలోనూ  ఈ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు పాఠశాలల నుండి దాదాపు 250 నుండి 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ యోగా సెషన్లో వివిధ యోగా ఆసన పద్ధతులు మరియు వాటి ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో  డాక్టర్ పి. లక్ష్మి దేవి, ఎల్. గోపాలి.  ఎం. గీతాంజలి. కె. సాయి ప్రియ. రచన బిశ్వాస్.  ఎస్. స్వర్ణ లత  రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'కేటీఆర్'కు మద్దతుగా.. తరలిన 'గులాబీ దళం'





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఫార్ములా ఈ రేసింగ్ కేసు విచారణకు హాజరై బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కు మద్దతుగా సోమవారం మల్కా జిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఆ పార్టీ నాయకులు తెలంగాణ భవ న్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జై తెలంగాణ...జై కేసీఆర్, జై కేటీఆర్...అంటూ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, జగ దీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, జేఎసీ వెంకన్న, మోనార్ భాగ్యానంద్ రావు, ఉస్మాన్, దుంబాల సత్తయ్య, ఆదినారాయ ణ, జోగు శ్రీనివాస్, బుద్ది నర్సింగరావు, మేకల రాముయాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంతరావు, చిన్నయాదవ్ , శ్రీని వాస్ గౌడ్, సత్యానారాయణ,గణేష్,నవాబ్, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## వివిధ డిజిటల్, పర్యావరణహిత కార్యక్రమాలను ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ దక్షిణ మధ్య రైల్వేలోని యూనిఫైడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, జోనల్ ఇంటర్ఛేంజ్ మానిటరింగ్ సిస్టమ్ (జెడ్.ఐ.ఎం.ఎస్.)స్టేషన్ ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టమ్ (ఎస్.ఐ.ఎం.ఎస్.), మెట్టుగూడ, సికింద్రాబాద్ సిగ్నల్ టెలికాం వర్క్‌షాప్‌లో 198 కె.డబ్ల్యు. పి (కిలోవాట్ పీక్) సోలార్ ప్లాంట్ మొదలైన వివిధ డిజిటల్, పర్యావరణ అనుకూల కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగర్వాల్, ఇతర ప్రధాన విభాగాల అధిపతులు, సీనియర్ అధికారులు, సిబ్బంది కూడా హాజరయ్యారు. ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే ఆటంకాలు, కార్యాచరణ ఆవశ్యకతలు వంటి అత్యవసర పరిస్థితులలో పర్యవేక్షణ, సమన్వయాన్ని మెరుగుపరచడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా విపత్తు నిర్వహణ నియంత్రణ గది (డి.ఎం.సి.ఆర్. ) వద్ద ఏర్పాటు చేయబడిన యూ.సి.సి.సి స్థాపించబడింది. ఈ సౌకర్యం హై-ఎండ్ డిజిటల్ డిస్ప్లేలను కలిగి ఉంది, వీటిలో రెండు 86-అంగుళాల టి. వి స్క్రీన్లు రెండు 65-అంగుళాల ఇంటరాక్టివ్ డిస్ప్లేలు ఉన్నాయి. ఇవి డేటా లాగర్ల నుండి రియల్-టైమ్ సమాచార సేకరణను అందించే డాష్‌బోర్డ్, స్టేషన్ల లోకోలు , సి.సి. టీ. వి నిఘా, ఎఫో. ఓ. ఐ. ఎస్ (ఫ్రైట్ ఆపరేషన్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్), సి.ఓ.ఎ(కంట్రోల్ ఆఫీస్ అప్లికేషన్) వంటి వ్యవస్థలతో అనుసంధానించబడి ఉన్నాయి.జోనల్ ఇంటర్ఛేంజ్ మానిటరింగ్ సిస్టమ్ (జెడ్.ఐ.ఎం.ఎస్. ) అనేది ఆరు డివిజన్లలో రైళ్ల పనితీరును పర్యవేక్షించడానికి ఒక సాధనం. ఇది లైవ్ డాష్‌బోర్డ్ ద్వారా రేక్, లోకో వివరాల గురించి నిజ-సమయ సమాచారాన్ని అందిస్తుంది. ఇది సున్నితమైన రైలు కార్యకలాపాలను సులభతరం చేస్తుంది. మరొక వ్యవస్థ, స్టేషన్ ఇన్ఫర్మేషన్ మానిటరింగ్ సిస్టమ్ (ఎస్.ఐ.ఎం.ఎస్), జోన్ అంతటా కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడానికి రూపొందించబడిన సెంట్రల్ డేటాబేస్. ఈ ప్లాట్‌ఫామ్ ప్రతి స్టేషన్‌కు సంబంధించిన కీలకమైన సమాచారాన్ని త్వరితంగా, సక్రమమైన యాక్సెస్‌ను నిర్ధారిస్తుంది. సమర్థవంతమైన నిర్ణయం తీసుకోవడం, సజావుగా కార్యకలాపాలను నిర్వహించేందుకై చేదోడుగా ఉంటున్నది . ఎస్‌టి వర్క్‌షాప్‌లో ప్రారంభించబడిన 198 కె.డబ్ల్యు. పి సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్ దక్షిణ మధ్య రైల్వేలో స్థిరమైన, శక్తి-సమర్థవంతమైన కార్యకలాపాల వైపు ఒక ముఖ్యమైన అడుగును వేసిందని చెప్పడానికి ఇది ఒక నిదర్శనం. ఏటా సుమారు 320,760 యూనిట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేయడానికి రూపొందించబడిన ఈ ప్లాంట్ ప్రతి సంవత్సరం దాదాపు 259.8 టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని భావిస్తున్నారు. 198 కెడబ్ల్యూపి సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ ప్లాంట్ రోజుకు 4.5 యూనిట్ల చొప్పున వర్క్‌షాప్ యొక్క వార్షిక శక్తి వినియోగ అవసరాలను పూర్తిగా తీరుస్తూ దీనిని సమర్థవంతంగా ఎనర్జీ న్యూట్రల్ వర్క్‌షాప్‌తగా మారుస్తుంది. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ డిజిటల్ చొరవలు రైల్వే కార్యకలాపాలు వేగంగా, మరింత సమర్థవంతంగా స్మార్ట్ గా పనిచేయడానికి దోహద పడతాయని అన్నారు. ఈ ఆవిష్కరణలు భద్రతను మెరుగుపరు స్తాయని మరియు అత్యవసర పరిస్థితుల్లో సజావుగా పనిచేయడాన్ని నిర్ధారిస్తాయని ఆయన అన్నారు. జనరల్ మేనేజర్ పర్యావరణహిత చొరవలపై మాట్లాడుతూ సౌర ప్లాంట్ ప్రారంభం గ్రీన్ ఎనర్జీ పరిష్కారాలను స్వీకరించడానికి దక్షిణ మధ్య రైల్వే స్థిరమైన ప్రయత్నాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

## ఏ.పి. రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు- రామనారాయణ రావులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమలేష్ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో కౌశల్ వికాస్ మంత్రి అచ్చెన్నాయుడు ,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రావుల సంయుక్త ఆధ్వర్యంలో టి.టి.డి.బోర్డు చైర్మన్ బి.ఆర్.నాయుడు,సభ్యులు,శాఖల అధికారులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో అయోధ్య రామ్ చారిటెబుల్ ట్రస్ట్ ధర్మాచార్య పీఠం తరపున స్వామి కమలేష్ మహరాజ్ తోపాట ఆయన శిష్య బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలేష్ మహరాజ్,ప్రచార సంచాలకులు రిధేష్ జాగిర్దార్‌లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు పురాతన దేవాలయాలు దూప,దీప నైవేద్యాలకు నోచుకోలేని పరిస్థితి నెలకుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆలాంటి ఆలయాలను గురించి, వాటిని మరింత అభివృద్ధి పరిచి,పురాతన ఆలయాలకు పూర్వ వైభవనం తీసుకువస్తే, ఆలయాలకు భక్తులుకూడ భారీగా తరలివచ్చి,స్వామివారికి ప్రత్యేక పూజలు చేసేందుకు తగిన అవకాశం కలుగుతుందన్నారు. టి.టి.డి.బోర్డులోకూడ అధ్యాత్మికపట్ల ఎంతో శ్రద్ధ ఉన్న వారికే తగిన పీఠం వేయాలని, సభ్యులుగా నియమితులయినవారు నిరంతరం అధ్యాత్మిక సేవలు,ఆలయాలభివృద్ధికి పాటుపడేదిశగా పనిచేసేవిధంగా తగిన చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కమలేష్ మహరాజ్,రిధేష్ జాగిర్దార్‌లు ప్రత్యేకంగా రాష్ట్రగ మంత్రులు,టి.టి.డి.బోర్డు చైర్మన్,దేవాదాయ శాఖ కమీషనర్‌లను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

## న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ జంట నగరాల్లో న్యాయవాదుల విధులు బహిష్కరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది, మాజీ కోశాధికారి పి. నారాయణపై జరిగిన దాడి రాష్ట్ర న్యాయవాద వర్గాలను కుదిపేసింది. జూన్ 7వ తేదీన వనస్థలిపురం వద్ద నుండి కొందరు కక్షిదారులు ఆయనను అపహరించి, అతి దారుణంగా హింసించిన సంఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధిత న్యాయవాది ఫిర్యాదు మేరకు వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ దాడిని తీవ్రంగా ఖండించిన జంట నగరాల న్యాయవాదులు, న్యాయవాదులపై పెరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేస్తూ తమ విధులను బహిష్కరించారు. నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి కిషోర్, కార్యదర్శి వెంకట రమణ గౌడ్ల ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలువుతూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాదులు బాధితులకు న్యాయం అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. అలాంటి వారిపై దాడులు జరగడం తీవ్రమైన విషయమేగాక, న్యాయ వ్యవస్థపై దాడిగా భావించాలి, అని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతున్న నేపథ్యంలో, ప్రత్యేక రక్షణ చట్టాన్ని తక్షణమే రూపొందించాలని వారు డిమాండ్ చేశారు.ఇలాంటి దాడులను అడ్డుకునేందుకు న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం అవసరం. ఈ అంశంపై న్యాయవాద సంఘాలు ఎప్పటినుంచో పోరాడుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి, అని నేతలు పేర్కొన్నారు.రానున్న రోజుల్లో తమ న్యాయపరైన డిమాండ్ న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవీందర్, చంద్ర మోహన్, న్యాయవాదులు వేణు, నాగేందర్, చింతల కృష్ణ , హనీఫ్ ఖాన్ , గంపా వెంకటేశం, అమర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట్, మేజర్‌న్యూస్ :కమ్యూనిటీ మిడియేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హైకోర్టు జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు అన్నారు. ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ ఫర్ ద డిసేబుల్డ్ (ఫేడ్) ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ సంస్థ సహకారంతో అక్బర్ బాగ్ లూయిస్ బ్రెయిలీ పార్కు ఆవరణలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మెడిటేషన్ సెంటర్ను ఆదివారం ఆయన ప్రారంభించారు.జస్టిస్ మాట్లాడుతు మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల ను పరిష్కరించుకోవడానికి కమ్యూనిటీ మెడియేషన్ సెంటర్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ సిహెచ్ పంచాక్షరి,జిల్లా న్యాయ సేవ కార్యదర్శి కిరణ్మయి, న్యాయ సేవ పరిపాలన అధికారి రాజు, ట్రెండ్ మీడియేటర్ అబ్దుల్ లతీఫ్ అహ్మద్, ఫేడ్ చైర్మన్ గంగారాం, ప్రధాన కార్యదర్శి చెరుకు నాగభూషణం, అసిఫ్, రాకేష్, సురేష్, గంగాధర్ రావు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలి

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి.....**



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించేదిశగా సంబంధిత అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె పాల్గొని,వివిధ ప్రాంతాలనుంచివచ్చిన దరఖాస్తుదారులనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్జీదారుల దరఖాస్తుల్లో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించుటలకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 147 దరఖాస్తులు వచ్చినట్లు,వాటిలో అధికంగా హౌజింగ్,ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్లు,రెవెన్యూ తదితర శాఖలకు సంబంధించిన ఆర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలని,జి. ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారితోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా మాన్సూన్ శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్

**కమిషనర్ ఆర్.వి.కర్ణన్**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా మాన్సూన్ శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మాన్సూన్ శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన నల్లకుంట ఫీవర్ హాస్పిటల్ సమీపంలో జరుగుతున్న మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్. మాట్లాడుతూ... వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు జిహెచ్ఎంసీ లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు, రాజకీయ నాయకులు జిహెచ్ఎంసి కి సహకరించి విజయవంతం చేయాలన్నారు. వార్డు లో పనిచేసే శానిటేషన్ కార్మికులు మొత్తం ఒకే చోట కాకుండా ఏ ప్రాంతం వారిని అక్కడే వినియోగించుకోవాలని అడిషనల్ కమీషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, జోనల్ కమీషనర్ రవి కిరణ్, ఏ.ఎం.హెచ్. హేమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 22న భారీ ఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటు

## ఎంపి ఈటల రాజేందర్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తవడంతో పాటు మల్కాజిగిరిలో తాను ఎంపీగా గెలిచి ఏడాది గడిచిన నేపథ్యాన్ని పురస్కరించుకొని ఈనెల 22న ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. బీజేపీ సాధించిన విజయాలను ఇంటింటికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఇంపీరియల్ గార్డెన్ లో జరగబోయే ఈ ఎగ్జిబిషన్ కు సంబంధించి ఏర్పాట్లను ఆయన కంటోన్మెంట్ నామినెటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ తో కలిసి సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో గత 11 సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, మల్కాజ్ గిరి పార్లమెంట్ లో జరిగిన అభివృద్ధి ని ఎగ్జిబిషన్ రూపంలో ప్రజలకు తెలియపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం లో తనను గెలిపించిన ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రధాని మోడీ నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా వికసిత భారత్ లక్ష్యంగా ఆయన పనిచేస్తున్న తీరు ఎంతో గొప్పదని కొనియాడారు. దేశాన్ని గొప్ప ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్ది ప్రపంచంలోనే భారతదేశానికి గొప్ప గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడిగా మోడీ చరిత్రలో నిలిచారని అన్నారు. పేద మధ్య తరగతి సబ్బండ వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చి వారి పురోగతికి తోడ్పాటును అందించారని వివరించారు.

# భద్రతను పెంచే ప్రయత్నంలో సీసీటీవి కెమెరాలు ప్రారంభం

## సీఐ నర్సింహ రాజు

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: బాలానగర్ పోలీస్ స్టేషన్ పరదిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, చరబండరాజు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీకెమెరాలను సోమవారం బాలానగర్ సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన విరాళం అందించిన స్థానిక బీజేపీ నేత ప్రమోద్ మోడీని ఈ సందర్భంగా సీఐ అభినందించారు.బాలానగర్ సీఐ నర్సింహా రాజు ప్రకారం, నిఘా వ్యవస్థ నేరాల గుర్తింపును మెరుగుపరచడమే కాకుండా, పోలీసు ప్రతిస్పందనను వేగవంతం చేయడానికి కూడా సీసీటీవీలు వీలు కల్పిస్తాయన్నారు. ప్రజా భద్రతను బలోపేతం చేసే ప్రయత్నంలో భాగంగా,




ఇటీవల వివిధ కలనిలో కొత్త సీసీటీవి కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సరితా రెడ్డి, స్కూల్ ప్రైనిసిపల్ అరుణ్ జ్యోతి, ప్రమోద్ మోడీ, కిరణ్, శివరాంజని స్థానికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

## కందుకూరులో నిర్వహించిన పథకాలపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్న్యూస్ ( జూన్ 16): గడిచిన 11 సంవత్సరాలలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నో ప్రజా సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, మండల ఇంచార్జీ పోరెడ్డి నర్సింహరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, కడారి జంగయ్య యాదవ్,ఎల్మటి దేవేందర్రెడ్డిలు అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మండల కేంద్రంలోని కంటరి రామ్‌రెడ్డి పంక్షన్‌హాల్లో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చే సిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్రం ఉజ్వల గ్యాస్, స్మశాన వాటికలు, రైతు బంధు,యూరియాపై ధరలు తగ్గింపు, ప్రధానమంత్రి భీమా యోజన, అవాస్ యోజన వంటి పథకాలను ప్రతి ఇంటికి అందుతున్నాయని,వీటిని ప్రజలకు వివరించవల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలో కలిసికట్టుగా ఉండి బీజేపీ పార్టీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పండల శ్రీనివాస్ గౌడ్, సాధ మల్లారెడ్డి, జిట్టా రాజేందర్‌రెడ్డి ఎగ్గిడి సత్తయ్య, నల్లబోలు నర్సింహరెడ్డి, బాబురావు, పున్న భిక్షపతి, గౌర ప్రభాకర్, బక్క మల్లేష్, గౌర పర్వతాలు, కృష్ణారెడ్డి, అచ్చన పాండు, కొంతం జంగారెడ్డి, సురసాని భూమిరెడ్డి,చిలుకల రఘునందన్, డిల్లీ అనిల్, నర్సింహ, నరేందర్ ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అషాఢ మాసం బోనాలకు సర్వసిద్ధం చేయాలి



మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 16): మణికొండ మున్సిపల్‌లోని 13వ వార్డులోని పోచమ్మ టెంపుల్ అమ్మవారిని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆషాడ మాసం బోనాల పండుగ రాబోతున్న సందర్భంగా నరేందర్‌రెడ్డి గుడికి రంగులు వేయుటకు 2లక్షల రూపాయల చెక్కును పెయింటర్ బ్రహ్మయ్యకు అందజే సి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ కాలనీ అధ్యక్షులు ఎం.రాఘవరెడ్డి, బి.రవికాంత్‌రెడ్డి, డి. శివకుమార్, బి.రాములు తదితరులు పాల్గొన్నారు.

# కేశంపేటలో చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు భూమిపూజ



కేశంపేట, మేజర్న్యూస్ (జూన్ 16): కేశంపేట మండల కేంద్రంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు సోమవారం రజకసంఘం నాయకులు మాజీ జడ్పిటిసి తాంద్ర విశాలశ్రావణ్‌రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలశ్రావణ్‌రెడ్డి, సంఘం నాయకులు ఐలమ్మ పెత్తందారి వ్యవస్థపై చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ వీరేష్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, నాయకులు జగదీశ్వర్, శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, రూప్లానాయక్, కరుణాకర్‌రెడ్డి, రజకసంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్లోక పేరుతో జరిగే దోపిడిని అరికట్టాలి

- ఏబీవీపీ నాయకుడు శ్రీరామ్
- తుక్కుగూడలోని శ్లోక పాఠశాల ముందు ఏబీవీపీ ధర్నా



మహేశ్వరం,మేజర్న్యూస్ (జూన్16): శ్లోక పేరుతో జరిగే దోపిడిని అరికట్టాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ అన్నారు. సోమవారం తుక్కగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శ్లోక పాఠశాల ముందు ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. విద్యను వ్యాపారంగా మార్చి పేద విద్యార్థుల తల్లిదండ్రులను మాయ మాటలతో అడ్మిషన్లు చేస్తున్న శ్లోక పాఠశాల పై చర్యలు తీసుకోవాలని, డొనేషన్లు, అడ్మిషన్ ఫీజులు వసులు చేస్తూ సిబిఎస్ఈ,ఐసిఎస్ఈ పేరుతో మోసం చేస్తున్నారని తెలిపారు. ఓపెనింగ్ పర్మిషన్ ఉందని చెప్తున్న యాజమన్యం సిబిఎస్ఈ,ఐసిఎస్ఈ పేరుతో మెదటి సంవత్సరం ఒక్కో విద్యార్థికి లక్షకు పైగా ఫీజులు పెట్టి బ్రాండ్ పేరుతో తో ప్రకటనలు చేసి పెద్ద పెద్ద హోర్డింగులతో వ్యాపారం కోనసాగిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సేవా దృకృథంతో నడవాల్సిన పాఠశాల విద్యను వ్యాపారం చేస్తున్నాయన్నారు. యజమన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దొంతగోని శివ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుణవంత్,జగదీష్,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్, నగర కార్యదర్శి ఢిల్లీ భాను, నాయకులు వెంకటరమణ, కార్తీక్, శ్రీకాంత్ సయ్యద్. పవన్, వంశి, త్రిషల్, సిద్దార్థ్, తదితరులు పాల్గొన్నారు.